అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 155 | 28-08-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు

నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు.



2 లో..

## వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారు లకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసు కున్నాయి .



## మైనింగ్ ఎజి జయరాజు ఇళ్లపై ఎసిబి దాడులు

భాగ్యనగరంలో మరోసారి ఏసీబీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.



2

## హన్మకొండలో బిఆర్ఎస్ ధర్నా

### హరీష్ రావు అరెస్ట్‌తో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు

బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

# ఖేలో ఇండియా సంవాద్





2 లో..

## దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

### క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారంనిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ÷-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పకొచ్చారు.



2

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.



## నేడు ఎథిక్స్ కమిటీ సమావేశం

కడియంపై వ్యాఖ్యలపై కౌశిక్ రెడ్డికి నోటీసులు

కౌశిక్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నంపై వేముల ఆగ్రహం

వార్త 2లో



## జిందాల్ వర్సిటీలో లెక్చర్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

## ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్,

ఆటో డ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది.





2

## తెలంగాణలో జనగణనకు గెజిట్ నోటిఫికేషన్



# నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు

## విషాదంలో 175కు పెరిగిన మృతుల సంఖ్య

## సహాయక చర్యలకు అనుమతి కోరిన జగ్గీవాసుదేవ్

**ఖాట్మండ్, అక్షరకలం ప్రతినిధి**

నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు. ఈ విషాదంలో మృతుల సంఖ్య 175కు పెరిగింది. నేపాల్ లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం.. ఈ ఆకస్మిక వరదల కారణంగా 826 మంది ఆచూకీ గల్లంతయ్యింది. వారిలో 85 మంది భద్రతా సిబ్బంది కాగా.. 162 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 579 పర్యాటకులు ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ భారీ విపత్తు తీవ్రతను అంచనా వేస్తున్నాం అని ఖనాల్ పేర్కొన్నారు. అటు టిబెట్ వైపు 588 మంది గల్లంతయ్యారు. వారిలో 260 మంది విదేశీయులే. హిమాలయాల్లో కరిగిన మంచు జలవనరుల్లో నీటి మట్టాలను పెంచుతుందని, ఇప్పుడు మనందరం చూసింది అదేనని నేపాల్ మంత్రి అన్నారు. ఈ వరద మరింత దిగువకు ప్రవహించి ఉంటే.. భారత రాష్ట్రాలపైనా ప్రభావం పడేందని తెలిపారు. గతంలోనూ ఇలా జరిగిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. భారత్, చైనా, నేపాల్, భూటాన్ పర్యావరణపరంగా అనుసంధానమై ఉన్నాయని, ఈ దేశాలు తమ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు సంభవించిన వరద గురించి చైనాకు ముందే తెలిసినా నేపాల్‌ను అప్రమత్తం చేయలేదని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి స్పందన వచ్చింది. ఈ వరదల్లో ఈశా ఫౌండేషన్‌కు చెందిన దాదాపు 80 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. దీనిపై సద్గురు జగ్గీ వాసుదేవ్ స్పందించారు. సహాయక చర్యల్లో సహకరించేందుకు తనతోపాటు మరికొంతమంది వాలంటీర్లను అనుమతించాలని చైనా అధికారులను కోరారు. ప్రకృతి విపత్తుతో అల్లకల్లోమైన హిమాలయ దేశానికి భారత్ ఆపన్న హస్తం అందించింది. రెండు విమానాల్లో 47.5 టన్నుల సహాయక సామగ్రితో పాటు రెస్క్యూ బృందాలను ఖాఠ్మాండూకు పంపింది.

# వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

## భారతీయ విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఇక్కట్లు

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసు కున్నాయి .వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ శిక్షణ కోసం కొన్ని వీసా అపాయింట్ మెంట్లను మార్చుతున్నారు. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొంతమంది దరఖాస్తుదారులకు కూడా అపాయింట్‌మెంట్లు రద్దు చేసి, కొత్త తేదీని తర్వాత తెలియజేస్తామని సమాచారం అందించారు ఇటీవలి కాలంలో అమెరికాలో హెచ్-1బీ ఆమోదాల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైగా ఉంది. ప్రస్తుతం అమెరికా యూనివర్సిటీలలో 3,30,000 మందికి పైగా భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందువల్ల వీసా ఇంటర్వ్యూ తేదీలో ఆలస్యం విద్యార్థుల యూనివర్సిటీ జాయినింగ్ తేదీలను, ఉద్యోగుల జాబ్ ఆఫర్లు, రీలొకేషన్ ప్లాన్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే ఎఫ్-1 స్టూడెంట్ వీసాలు లేదా హెచ్-1బీ వర్క్ వీసాల జారీని పూర్తిగా నిలిపివేయలేదు. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్‌లో అంతరాయం మాత్రమే ఏర్పడుతోంది. అమెరికా ఇప్పటికీ భారతీయ విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులకు ముఖ్యమైన గమ్యస్థానంగానే ఉంది. అయితే వీసా స్క్రీనింగ్, హెచ్-1బీ ఖర్చులు, ఎంపిక విధానం, ఎఫ్-1 నిబంధనలు, అపాయింట్‌మెంట్ టైమ్‌లైన్లలో మార్పులు రావడంతో అమెరికా వెళ్లే ప్రణాళిక గతంలో కంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన అవసరం ఏర్పడింది.

# మైనింగ్ ఎజి జయరాజు ఇళ్లపై ఎసిబి దాడులు

## భారీగా నగదు, నగలు స్వాధీనం

**హైదరాబాద్,**

భాగ్యనగరంలో మరోసారి ఏసీబీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం తెల్లవారుజాము నుంచే సోదాలు మొదలయ్యాయి. భూపాలపల్లితో పాటు హైదరాబాద్, సూర్యాపేట, తాండూరు ప్రాంతాల్లోని 8 చోట్ల అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయి. సోదాల్లో జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదు, బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బోడుప్పల్‌లో జీ ప్లస్ వన్ బిల్డింగ్, ల్యాండ్ డాక్యుమెంట్లను గుర్తించి.. పరిశీలిస్తున్నారు. బ్యాంకులో రూ.60 లక్షల నగదు ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే రెండు కార్లు, రెండు బైక్‌లు, జనగామలో ఐదు ఎకరాల భూమి ఏసీబీ అధికారుల తనిఖీల్లో బయటపడింది. సోదాలపై ఏబీసీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్ మాట్లాడుతూ.. భూగర్భ జల గనుల శాఖ ఏడీ జయరాజు నివాసంలో పాటు మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఉదయం నుంచి జరుగుతున్న సోదాల్లో నలభై తులాల బంగారాన్ని గుర్తించామన్నారు. జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదుతో పాటు ఆయన బ్యాంకు ఖాతాలో నగదును కూడా గుర్తించామని చెప్పారు. జనగామలో జయరాజుకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని.. ఆయనపై ఏసీబీకి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లోనే నాలుగు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయని సాయి మనోహర్ తెలిపారు. తాండూరు, వరంగల్‌లోని జయరాజ్ సన్నిహితులు, బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు జరుగుతున్నాయని అన్నారు. బోడుప్పల్‌లో జీ ప్లస్ వన్ బిల్డింగ్‌తో పాటు రెండు కార్లు, రెండు బైక్‌లను కూడా గుర్తించామన్నారు. సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతాయని.. సోదాల అనంతరం ఆయన అక్రమాస్తులపై క్లారిటీ వస్తుందని వెల్లడించారు. జయరాజ్ ఇటీవలే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతు న్న



కొందరితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గతంలో అనేకసార్లు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టరా..? అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# ఖేలో ఇండియా సంవాద్

## దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

## క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**




దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారంనిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ÷-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# హన్మకొండలో బిఆర్ఎస్ ధర్నా

## హరీష్ రావు అరెస్ట్‌తో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు





**వరంగల్,**

బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

# నేడు ఎథిక్స్ కమిటీ సమావేశం

## కడియంపై వ్యాఖ్యలపై కౌశిక్ రెడ్డికి నోటీసులు

## కౌశిక్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నంపై వేముల ఆగ్రహం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఆగస్ట్ 29న అసెంబ్లీ కమిటీ హాల్1లో ఉదయం 11 గంటలకు ఎథిక్స్ కమిటీ భేటీ కానున్నది. కౌశిక్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదుపై కమిటీ విచారించనున్నది. కాగా, 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నదని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళ్లున్నరు.. బోర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'అరేయ్ తోలుతీస్తా, బయట తిరుగనివ్వను' అని దానం నాగేందర్, 'పదికత్తులు లేస్తే మీ తలలు తెగుతయ్.. కత్తులతో కోలాటమాడుతా' అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా? అని సూటిగా ప్రశ్నించారు. వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధింపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశిక్ ఆక్షేపించారని తెలిపారు.

# జిందాల్ వర్సిటీలో లెక్చర్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఆహ్వానం అందింది. విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్' ఇవ్వాలని యూనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు



చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడమిని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లోనూ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశేష గుర్తింపు సాధించింది. గతంలో రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, భారత ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సహా పలువురు ప్రముఖులు జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేటీఆర్ ఈ ఆహ్వానాన్ని స్వీకరించి యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులతో తన ఆలోచనలను పంచుకుంటారని యూనివర్సిటీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి,**

మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాచారెడ్డి పీఏసీఎస్ నూతన చైర్మన్ నౌసిలాల్ నాయక్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ రైతులు పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. సంఘంను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, పాల్గొన్నారు.

# తెలంగాణలో జనగణనకు గెజిట్ నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణలో జవఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జవఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

### వ్యక్తిగత వివరాల నమోదు

జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు? వారి వృత్తి ఏమిటి? వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.

### వలసల వివరాలపై ప్రత్యేక దృష్టి

ప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జవఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా: రాఖీ బంధం -- బాలికల భద్రతకు మన ప్రతిజ్ఞరాఖీ వేడుకలు

రంగారెడ్డి జిల్లా రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, బేటీ బచావో -- బేటీ పడావో (దీదీదీూ) కార్యక్రమంలో భాగంగా "రాఖీ బంధం -- బాలికల భద్రతకు మన ప్రతిజ్ఞ" అనే సందేశంతో రాఖీ వేడుకలు మరియు సంతకాల ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన భారీ రాఖీ ద్వారా ఆడపిల్లల భద్రత, గౌరవం, విద్య, సమానత్వం మరియు సురక్షితమైన భవిష్యత్తు పట్ల సమాజం యొక్క బాధ్యతను చాటిచెప్పే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. కార్యక్రమం యొక్క ప్రధాన సందేశం ఈ రాఖీ బంధం సాక్షిగా ఆడపిల్లల



భద్రతకు మన సంతకం, ఆమె గౌరవానికి మన హామీ, ఆమె భవిష్యత్తుకు మన భరోసా. రాఖీ కేవలం సోదర--సోదరీమణుల మధ్య ప్రేమకు ప్రతీక మాత్రమే కాకుండా, ప్రతి ఆడపిల్లను రక్షించాలి, గౌరవించాలి, చదివించాలి, సమాన అవకాశాలు కల్పించాలి అనే సామాజిక బాధ్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతకాల ప్రచారంలో జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, యువత మరియు ప్రజలు పాల్గొని బాలికల భద్రత మరియు సాధికారతకు తమ మద్దతును



సంతకాల ద్వారా తెలియజేశారు. ఆడపిల్లకు రక్షణ కల్పించడం ఒకరి బాధ్యత కాదు సమాజం మొత్తం తీసుకోవాల్సిన బాధ్యత. అనే సందేశంతో ప్రతి ఒక్కరూ బాలికల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ సి. నారాయణ రెడ్డి, ఐ.ఏ.ఎస్. గారు పాల్గొని మాట్లాడుతూ, బాలికలకు సురక్షితమైన మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలికలకు విద్య, భద్రత, సమాన అవకాశాలు మరియు ఆత్మవిశ్వాసం కల్పించడం ద్వారా మాత్రమే సమాజం సమగ్ర అభివృద్ధి సాధించగలదని తెలిపారు. బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమం యొక్క లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ, బాలికలు మరియు పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్య ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్(రాదీ) శ్రీమతి కిరణ్మయి గారు కార్యక్రమంలో పాల్గొని బాలికల రక్షణ, విద్య మరియు సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాఖీ పండుగను ఒక సామాజిక బాధ్యతకు ప్రతీకగా మలచడం ద్వారా బాలికల భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్ (=వజవఅబవ) శ్రీ చంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ, "బాలికల భద్రత మన బాధ్యత" అని పేర్కొన్నారు. బాలికల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శాంతి శ్రీ గారు మాట్లాడుతూ, బాలికల భద్రత, గౌరవం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని పిలుపునిచ్చారు. రాఖీ బంధం ద్వారా బాలికల రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, గౌరవం మరియు సమానత్వం కోసం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీ హరీష్ గారు, ఏవో శ్రీ సునీల్ నాధాని గారు, ఐ డి ఓ సి సూపరింటెండెంట్ గారు, ట్రెజరీ అధికారి శ్రీ జి. సూర్యనారాయణ గారు, ఇతర ప్రభుత్వ అధికారులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, డి హెచ్ ఈ డబ్ల్యూ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది, కిశోర బాలికలు మరియు డాన్ బోస్కో హోమ్స్ పిల్లలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

రంగారెడ్డి :అక్షర కలం

నో మ్యాపింగ్, ఏ ఎస్ డి , ఓటర్ల వివరాల సవరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామ/వార్డు సభల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, ఏ ఎస్ డి (ఆబ్సెంట్ , షిఫటెడ్ , డూప్లికేట్ ) కేటగిరీలకు సంబంధించిన ఓటర్ల వివరాలను నిశితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లకు సరైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాతో వివరాలు సరిపోలకపోవడం లేదా అవసరమైన వివరాలు సమర్పించ లేకపోవడం వంటి కారణాలతో నో మ్యాపింగ్ కేటగిరీలోకి వచ్చిన అర్హులైన ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సరైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లు తమ అర్హతను నిరూపించేందుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతించిన ధ్రువపత్రాలను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన గుర్తింపు లేదా ధృవీకరణ పత్రాలు, ఉద్యోగి/పెన్షన్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్, శాశ్వత నివాస ధృవీకరణ పత్రం, భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్ తదితర అనుమతించిన పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించవచ్చని వివరించారు. సమర్పించే ప్రతి పత్రం స్పష్టంగా ఉండటంతో పాటు సంబంధిత వ్యక్తికి చెందినదై ఉండాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా పత్రాన్ని అప్‌లోడ్ చేయకుండా, నిబంధనలకు అనుగుణమైన సరైన ధ్రువపత్రాలను మాత్రమే సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే వివరాలు సాఫ్ట్‌వేర్ ఆధారంగా పరిశీలించబడుతున్నందున పత్రాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడటమే ఎన్నికల ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అర్హత లేని, మరణించిన, డూప్లికేట్ లేదా వాస్తవంగా ఆ ప్రాంతంలో నివసించని ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి కారణం లేకుండా అర్హత ఉన్న ఓటరు పేరు తొలగించబడదని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని తెలిపారు. ప్రతి అభ్యర్థనను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి తగిన చర్యలు




తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఫారం--6, ఫారం--7, ఫారం--8 వినియోగంపై అవగాహన కల్పించాలి

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులు ఫారం--6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అర్హత పొందిన వారు కూడా నిబంధనల ప్రకారం ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఉన్న పేరును తొలగించాల్సిన పరిస్థితి ఉంటే ఫారం--7 ద్వారా అభ్యంతరం/తొలగింపు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ముఖ్యంగా మరణించిన వ్యక్తుల పేర్లు లేదా ఒకే వ్యక్తికి సంబంధించిన డూప్లికేట్ నమోదులు గుర్తించినప్పుడు నిబంధనల ప్రకారం ఫారం--7 ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. పేరు, తండ్రి/భర్త పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే ఫారం--8 ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. బి ఎల్ వో లు స్వయంగా ఓటరు వివరాలను మార్చకుండా, సంబంధిత ఫారం ద్వారా వచ్చిన అభ్యర్థన ఆధారంగానే నిబంధనల ప్రకారం సవరణలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

పోలింగ్ స్టేషన్/ప్రాంత మార్పులకు సరైన ఫారం వినియోగించాలి

ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు వేర్వేరు పోలింగ్ స్టేషన్లకు మ్యాప్ అయి ఉన్నా, లేదా ఓటరు వాస్తవంగా నివసిస్తున్న ప్రాంతానికి కాకుండా వేరే పోలింగ్ స్టేషన్‌కు కేటాయించబడి ఉన్నా, సంబంధిత మార్పును నిర్దేశిత ఫారం ద్వారా మాత్రమే చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

2002 ఓటర్ల జాబితా వివరాలను పరిశీలించుకోవాలి

నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న వ్యక్తులు ముందుగా 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. 2002లో తాము ఓటరుగా లేకపోతే, నిబంధనల ప్రకారం తల్లిదండ్రులు లేదా సంబంధిత కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను అందుబాటులో ఉన్న చోట సమర్పించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారా కూడా సంబంధిత అధికారిక ఆన్‌లైన్ సేవల్లోకి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించుకునే అవకాశం ఉన్నందున, స్మార్ట్‌ఫోన్ వినియోగించే వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన సందర్భాల్లో అధికారిక ఎన్నికల సిబ్బంది, బి ఎల్ వో లు, వీఆర్వో లు ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితానే సవరణకు కీలక అవకాశం

ప్రస్తుతం అందుబాటులో ఉన్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాలోని వివరాలను ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాతో సరిపోల్చుకుని పేరు, వయస్సు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారం ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా లభించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థనను అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం తొలగించడం, ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకంగా రూపొందించడం లక్ష్యంగా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

౨ రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు

వార్డు సభ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, నో మ్యాపింగ్, ఏ ఎస్ డి కేటగిరీలకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న అర్హులైన ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు, వారు సమర్పించే దరఖాస్తులు, ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి న్యాయం చేయాలని ప్రతినిధులు సూచించారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, చిరునామా మార్పులు, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను కూడా పారదర్శకంగా పరిష్కరించాలని వారు కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వెల్లడించిన అభిప్రాయాలు, సూచనలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ వార్డు సభలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ తహశీల్దార్ ఇందిరా దేవి, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతా..

-రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్

అక్షర కలం, అందోలు:

బీసీల సంక్షేమం, సమస్యల పై నిరంతరం పోరాడుతానని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నూతన యూత్ సెక్రెటరీ లింగన్నగారి అభిలాష్ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న ఆయనను రాష్ట్ర యూత్ సెక్రటరీగా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వులో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. బీసీల కోసం పోరాడుతున్న తనను గుర్తించి జిల్లా యూత్ అధ్యక్షుడి నుండి రాష్ట్ర యూత్ సెక్రటరీగా నియమించిన బీసీల సంక్షేమం కోసం పోరాడుతున్న ఉద్యమనేత ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. అభిలాష్ గౌడ్ నియామకం పట్ల సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం నాయకులు, యువజన విభాగం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.






## పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి.




రంగారెడ్డి అక్షర కలం

గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం సాతంరాయి గ్రామంలోని ఎంపీపీస్ సాతంరాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, కేంద్రం నిర్వహణ, పిల్లల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని సూచించారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పారిశుధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## పెద్ద షాపూర్‌లో యూనిఫాం స్టిచింగ్ సెంటర్ పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి.



రంగారెడ్డి అక్షర కలం

శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న యూనిఫాం స్టిచింగ్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫాం కుట్టే విధానం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. యూనిఫాం స్టిచింగ్ సెంటర్ నిర్వహణ, యూనిఫాం నాణ్యత, సమయానుసారం కుట్టుపని పూర్తి చేసే విధానంపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను నిర్ణీత సమయంలో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నా నీకు రక్ష..హెల్మెట్ అన్నకు రక్షణ...రాఖీ కట్టే చెల్లి కోసం హెల్మెట్ ధరించండి

-ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయండి

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

అక్షర కలం, అందోలు:



రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ రక్షా బంధన్ శు భాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, బస్టాండ్లు, మహిళలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో షీ టీమ్స్ నిరంతరం నిఘా కొనసాగిస్తాయన్నారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా లేదా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించినా వెంటనే జిల్లా షీ టీమ్ నంబర్ 8712656772కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు రాఖీ పౌర్ణమి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. చెల్లి కట్టే రాఖీ నీకు రక్షణ బంధం...నువ్వు ధరించే హెల్మెట్ నీ ప్రాణానికి రక్షణ కవచమని, రాఖీ కట్టే చెల్లి కోసం మాత్రమే కాకుండా నీ కుటుంబం కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం మంచిదని ఎస్పీ సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆర్థికపతనం దిశగా ..అమెరికా ఫస్ట్ నినాదం !

ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి. ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు.వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు.

నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశీయోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి



దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

## ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



మందమర్రి, ఆగస్టు 27 అక్షర కలం:

ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు పట్టణంలో, మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రతి దుకాణాన్ని సందర్శించి, రక్షాబంధన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, పూర్వము దేవతలు రాక్షసులపై విజయం పొందడానికి దేవేంద్రునికి సచిదేవి రక్షాబంధన కావించి, విజయం చేకూర్చాలని ఆశీర్వదించి పంపించిందని, కలి యుగంలో అధర్మంపై ధర్మం విజయము చేకూర్చుటకై ధర్మ జాగరణ సమితి సభ్యులు కృషి చేస్తూ రక్షాబంధన చేసి హిందువుల రక్షణకు సంఘటన చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి సభ్యులు ఆకుదారి లక్ష్మీనారాయణ, రాంటెంకి దుర్గారాజు, పైడిమల్ల అరుణ్ కుమార్, చెలిమిటి చంద్రమౌళి, కుమార్, జనార్ధన్, దుస్స రాజన్న కొంతం రాజు, ఆర్ఎంపి వైద్యులు తిప్పని శ్రీనివాస్, గాజుల శంకర్, అయిల్ల లక్ష్మణ్, ఎండి మతిన్ ఖాన్,పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు



మందమర్రి, ఆగస్టు 27 అక్షర కలం:

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, మండల తహశీల్దార్ స్వయంగా ఎంక్వైరీ చేసినప్పటికీ అర్హులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, మరల ఎంక్వయిరీ చేసి, అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు బత్తుల శ్రీనివాస్, ఎండి అబ్బాస్, బండారి సూరిబాబు, కనకం రవీందర్, తొగరి వెంకటస్వామి, దాసరి రాజనర్సు, పల్లె నర్సింగ్, రామసాని శేఖర్, మొగురం శ్రీనివాస్, ఎం రమేష్ లు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ విస్మరించిన గెలిచిన సంఘాలు

బొగ్గు గని కార్మికులకు వెంటనే ఐఆర్ 25 శాతం ప్రకటించాలి

మందమర్రి, ఆగస్టు 27 అక్షర కలం:

సింగరేణిలో గెలిచిన సంఘాల వైఫల్యం వలన కార్మికులు, అధికారులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సింగరేణిలో గెలిచిన సంఘాలు పైరవీలకే పరిమితమై, కార్మిక హక్కులను కొదువ పెట్టి, సింగరేణి పరిరక్షణ సైతం విస్మరించారని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు సిద్దంశెట్టి సాజన్ లు ఆరోపించారు గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్నా 12వ వేజ్ బోర్డు కమిటీని సైతం ఏర్పాటు చేయకుండా కేంద్రం జాప్యం చేస్తుందని, దానిని హెచ్ఎంఎస్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. 11వ వేజ్ బోర్డు కాలపరిమితి ముగిసి, నెల రోజులకు పైగా గడుస్తున్న వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు పై ఎలాంటి ప్రకటన చేయలేదని మండి పడ్డారు. పెట్టుబడిదారులతో, డీపీఈ గైడ్లైన్స్ పేరుతో అధికారుల సంఘంతో చర్చలు జరుపుతూ, కార్మికులకు దక్కాల్సిన ప్రయోజనాలను పక్కన పెట్టడం తగదన్నారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో మెరుగైన వేతన ఒప్పందం కుదిరే వరకు వెంటనే బొగ్గు గని కార్మికులకు ఇంటీరియర్ రిలీఫ్ (ఐఆర్) 25 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం ఆరు, ఏడు వేజ్ బోర్డు సమయంలో సైతం 12 శాతం, 15 శాతం ఐఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి కార్మికులు ప్రయోజనాలకు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు దాసోహం అయ్యి, నూతన లేబర్ కోడ్ లు, డిపిఈ గైడ్లైన్స్ పేరుతో, చర్చల పేరుతో వేజ్ బోర్డ్ ను జాప్యం చేయడం తగదన్నారు. కోలిండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాలతో సెప్టెంబర్ 2న నిర్వహించినున్న సమావేశంలో హెచ్ఎంఎస్ తో పాటు మిగిలిన సంఘాలనై ఏఐటియుసి, సిఐటియు, బిఎంఎస్ నేతలు సైతం ఐఆర్ పై ఒత్తిడి చేసి, సాధించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంవత్సరం గడిచి నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించలేదని, ఇప్పటికీ లాభాలు ప్రకటించకపోవడంలో మర్మం ఏమిటని ప్రశ్నించారు. 2024–25 ఆర్థిక సంవత్సరం కన్నా గత సంవత్సరం 2025–26లో మూడు శాతం తక్కువగా ఉత్పత్తి ఉత్పాదికత సాధించినప్పటికీ కార్మికుల సమిష్టి కృషితో గతంలో కన్నా భారీగా లాభాలు గడించామని వివరించారు. వెంటనే సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా పెట్టుబడి పేరుతో లాభాల్లో భారీగా కోత విధించడం జరిగిందని, ఆ నిధులనుండి ఏమాత్రం నిధులు పెట్టుబడి పెట్టారో పూర్తి సమాచారంతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో భారీగా క్లర్కికల్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని, అదే విధంగా ఎస్ అండ్ పిసి లో సైతం ఖాళీలు భారీగా ఉన్నాయని, వెంటనే యువ కార్మికులచే అంతర్గతంగా సింగరేణిలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి నిర్వహిస్తున్న మెడికల్ బోర్డులో కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా కొనసాగుతున్న ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి లు యాజమాన్యానికి తొత్తులుగా మారి, పైరవీలకే పరిమితమయ్యారని విమర్శించారు. హెచ్ఎంఎస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కవిత మెడికల్ బోర్డు నిర్వహించాలని, లేని పక్షంలో దీక్ష చేపడతామని పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దిగివచ్చి మెడికల్ బోర్డు నిర్వహించిందని, కానీ దానిలో కనీసం 20 శాతం కార్మికులకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆరోపించారు. అర్హులను ఫిట్ చేసి, అనర్హులను ఇన్ వ్యాలిడేషన్ చేశారని, సింగరేణి మెడికల్ బోర్డు మొత్తం అవినీతిమయంగా మారిందని విమర్శించారు. సింగరేణిలో నూతన గనులు తీసుకురాకపోవడం, అవినీతి పేరుకుపోవడంతో సింగరేణిలో భయానిక పరిస్థితి నెలకొందని, దీని అంతటికి గెలిచిన సంఘాల వైఫల్యమే కారణమని ఆరోపించారు. నూతన గనులను తీసుకురావడంతో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సింగరేణి ప్రస్తుత పరిస్థితిపై యువ కార్మికుల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో రానున్న కాలంలో సింగరేణి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సింగరేణి దీనస్థితికి గెలిచిన సంఘాలే కారణమని, కార్మికులు, అధికారులపై సైతం వేధింపులు అధికమయ్యాయన్నారు. పనిముట్లను సైతం సరఫరా చేయాలేని స్థితిలో సింగరేణి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు, కార్మికుల హక్కుల సాధనకు యువ కార్మికులు, కార్మికులు అందరూ కలిసి వచ్చి, పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, నీరటి కార్తీక్, లింగాల కిరణ్, పరశురాం, శ్రావణ్ లు పాల్గొన్నారు.



## మీరాలం చెరువుకు మహర్దశ

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం

పనులను పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని





అధికారులతో సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి



చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ అరెస్ట్

పాకిస్తాన్‌తో రెండో టెస్ట్ ప్రారంభం కావడానికి ముందే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో తీవ్ర కలకలం చెలరేగింది. ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ శనివారం రాత్రి డెర్బీలోని ఒక నైట్‌క్లబ్ వద్ద జరిగిన గొడవలో ఇరుక్కున్నాడు. పోలీసులు అతడి చేతులకు బేడీలు వేసి క్లబ్ నుంచి బయటకు తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తున్నాయి. డెర్బీషైర్‌తో జరిగిన కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో దర్హామ్ తరఫున ఆడిన కార్స్, తన సహచర బౌలర్ మాథ్యూ పాట్స్ తో కలిసి నైట్‌క్లబ్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ వ్యవహారంపై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) అధికారికంగా స్పందిస్తూ సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలిపింది. డెర్బీలో జరిగిన కౌంటీ మ్యాచ్‌లో దర్హామ్ జట్టు 338 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ ఘటన చోటు చేసుకుంది. 31 ఏళ్ల బ్రైడన్ కార్స్ క్లబ్ లో గొడవకు దిగడంతో పోలీసులు నేరుగా రంగంలోకి దిగి అతడిని అరెస్టు చేశారు. “గత రాత్రి డెర్బీలో జరిగిన సంఘటన మా దృష్టికి వచ్చింది. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు స్టార్ట్ అయింది, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం” అని ఈసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వీడియో బయటకు రావడంతో ఇంగ్లాండ్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆస్ట్రేలియా పర్యటనలో జరిగిన 2025-26 యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ఘోరంగా ఓడినప్పటికీ, బ్రైడన్ కార్స్ 22 వికెట్లతో అద్భుతంగా రాణించాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు టెస్టుల కోసం ఎంపిక చేసిన ఇంగ్లాండ్ స్క్వాడ్‌లో కార్స్ చోటు దక్కించుకున్నాడు. లీడ్స్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 103 పరుగులతో గెలిచినప్పటికీ అతడికి తుది జట్టులో చోటు లభించలేదు. లార్డ్స్ వేదికగా గురువారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానున్న సమయంలో ఈ నైట్‌క్లబ్ వివాదం బయటపడటం జట్టు మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారిందనడంలో సందేహం లేదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా టూర్లలో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, గస్ అట్కిన్సన్ వంటి ప్లేయర్లు నైట్‌క్లబ్ వివాదాల్లో చిక్కుకోవడంతో గతంలో రాత్రిపూట కర్ఫ్యూ నిబంధనను అమలు చేశారు. అయితే బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ తర్వాత టెస్ట్ కెప్టెన్సీని మళ్లీ చేపట్టిన జో రూట్ ఇటీవల కర్ఫ్యూ నిబంధనలను సులభతరం చేశాడు. “ప్లేయర్లు అందరూ ఎదిగిన వ్యక్తులు, మైదానం వెలుపల బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో వారికి తెలుసు” అని రూట్ చెప్పిన కొద్ది రోజులకే బ్రైడన్ కార్స్ పోలీసులకు దొరికిపోవడం జట్టు క్రమశిక్షణపై అంతా వేలెత్తి చూపిస్తున్నారు.

# యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట!

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట లభించింది. శ్రీలంక ప్లేయర్ అసిత ఫెర్నాండోతో గొడవ పడిన ఘటనలో ఐసీసీ జరిమానాతో సరిపెట్టింది. యశస్వి జైస్వాల్‌తో పాటు అసిత ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. ఈ ఘటనలో యశస్వి జైస్వాల్‌దే తప్పంటూ మాజీ క్రికెటర్లు, కామెంటేటర్లు తీర్పు ఇచ్చారు. దాంతో యశస్వి జైస్వాల్‌పై నిషేధం పడుతుందని అంతా అనుకున్నారు. కానీ మ్యాచ్ రిఫరీ లెవెల్-1 నేరంగా పరిగణించి రూల్స్ ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలకు సంబంధించి ఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. ‘ఆదివారం కొలంబో వేదికగా మొదలైన రెండో టెస్ట్ తొలి రోజున ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1 రూల్‌ను ఉల్లంఘించిన శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండో, భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకున్నారు. ఆర్టికల్ 2.12 ప్రకారం ఒక ప్లేయర్, సపోర్ట్ స్టాఫ్, అంపైర్‌తో భౌతిక ఘర్షణకు దిగడం నేరం.మ్యాచ్ ఫీజు కోతతో పాటు చెరో డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. తమ తప్పులను ఫెర్నాండో, జైస్వాల్ అంగీకరించారు. దాంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే ఈ శిక్షలు ఖరారు చేస్తున్నాం. లెవెల్ 1 ఉల్లంఘనకు పాల్పడినప్పుడు కనీస శిక్షగా హెచ్చరిక, గరిష్టంగా ఆటగాడి మ్యాచ్ ఫీజులో 50 శాతం, ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్స్ ఉంటాయి.’అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. కొలంబో వేదికగా ఆదివారం ప్రారంభమైన రెండో టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. అసిత ఫెర్నాండో వేసిన ఒకే ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు బాదాడు. ఆ తర్వాత ఫెర్నాండో ఒక అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను 45 పరుగుల వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. వికెట్ తీసిన అనంతరం ఫెర్నాండో అత్యుత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ క్రమంలో అతను ఏదో మాట అన్నాడు. అది విన్న జైస్వాల్ ఆగ్రహంతో అతనిపైకి దూసుకెళ్లాడు. ఒకరికొకరు ఎదురెదురుగా నిలబడి నోరుపారేసుకున్నారు. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో నుదుటికి తాకింది. దాంతో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా, వైస్ కెప్టెన్ కమిందు మెండీస్ జోక్యం చేసుకొని ఇద్దర్నీ విడదీసాడు.




# సీఎస్‌కే కోచ్‌గా దినేశ కార్తీక్‌ను నియమించండి

టీమిండియా మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్‌ను చెన్నైసూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా నియమించాలని ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ సూచించాడు. ఐదు సార్లు ఛాంపియన్ అయిన సీఎస్‌కేకు విదేశీ కోచ్‌ల కంటే స్థానిక వ్యక్తులే మెరుగైన సేవలు అందించగలరని మాథ్యూ హేడెన్ అభిప్రాయపడ్డాడు.చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా 18 ఏళ్ల పాటు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఇటీవలే ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అతను ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టగా.. సీఎస్‌కే నయా హెడ్ కోచ్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది.తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన మాథ్యూ హేడెన్.. స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను తప్పించడం సాహోసోపేతమైన నిర్ణయంగా పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన మాథ్యూ హేడెన్.. దినేష్ కార్తీక్‌కు హెడ్ కోచ్ పదవి బాధ్యతలు ఇవ్వాలని చెప్పాడు. ‘సీఎస్‌కే వంటి పెద్ద జట్టుకు విదేశీ కోచ్ కోచ్ కంటే స్థానిక నేపథ్యం ఉన్న కోచ్ మరింత అనుకూలంగా ఉంటారు. దినేష్ కార్తీక్‌కు చెన్నై క్రికెట్ సంస్కృతి బాగా తెలుసు. కాబట్టి సీఎస్‌కే హెడ్ కోచ్ పదవికి దినేష్ కార్తీక్ సరైన వ్యక్తి. ఐపీఎల్ నుంచి రిటైర్ అయిన తర్వాత దినేశ్ కార్తీక్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి బ్యాటింగ్ కోచ్, కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మార్గదర్శకత్వంలో ఆర్‌సీబీ 2025లో తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవడమే కాకుండా ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ టైటిల్ నిలబెట్టుకుంది. సీఎస్‌కే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు దినేష్ కార్తీక్ సరిగ్గా సరిపోతాడు.’అని మాథ్యూ హేడెన్ చెప్పుకొచ్చాడు. కొత్త కోచ్ ఎంపికపై సీఎస్‌కే ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రటకన చేయలేదు. కానీ పలువురు మాజీ ఆటగాళ్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి.ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ పేరు బలంగా వినిపిస్తోంది. ఫ్లెమింగ్ పర్యవేక్షణలో ఐదు టైటిళ్లు గెలిచిన సీఎస్‌కే.. గత మూడు సీజన్లలో దారుణంగా విఫలమైంది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేకపోయింది. దాంతోనే అతన్ని సీఎస్‌కే తప్పించింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మారథం

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం ’ఇరుముడి’ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా ’ఇరుముడి’ నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని సంబరాలు చేసుకుంటున్నారు.



# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ ’హాయ్’. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

# టాక్సిక్ టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ’టాక్సిక్’ ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కల్పించిన విప్ బీర్ల అయిలయ్య



**అక్షరకలం వలిగొండ**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 ఏళ్లు నిండిన అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.?యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) గ్రామసభలో ఆయన పాల్గొని ఓటర్ల జాబితా పరిశీలనను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాబితాలో తప్పుల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపునకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి పారదర్శకమైన జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## చాడలో నూతన పాఠశాల భవనం ప్రారంభం

**అక్షరకలం వలిగొండ**





?యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో 'చాడా ఫౌండేషన్' ఆధ్వర్యంలో స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...?మౌలిక వసతులతో పాఠశాల భవనాన్ని నిర్మించడం అభినందనీయమని, ఇది భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.?గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి మంచి పేరు తేలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల నిర్మాణానికి సహకరించిన చాడా ఫౌండేషన్ ప్రతినిధులను, మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

## రాఖీ పండుగ వేడుకలు

**చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో సందడి**



**అక్షర కలం, చౌటుప్పల్**

రాఖీ పండుగ సందర్భంగా చౌటుప్పల్ లోని మల్లికార్జున స్కూల్ విద్యార్థులు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసు అధికారులకు,సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్,ఎస్ఐ లు కే. యాదగిరి,అజయ్ భార్గవ్,కు పోలీస్ స్టేషన్ సిబ్బందికి చిన్నారులు ప్రేమతో రాఖీలు కట్టారు. పోలీసులు సమాజ రక్షణ కోసం అందిస్తున్న సేవలను అభినందిస్తూ విద్యార్థులు తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సిఐ జి. మన్మధ కుమార్ మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించి,విద్యార్థులు,క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పోలీసు శాఖ మరియు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసే విధంగా సాగింది.

## సన్న వడ్లకు రూ.500 బోనస్:

**-- ?సెప్టెంబర్ 10 లోగా వివరాల నమోదు తప్పనిసరి**

**-- రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే బోనస్ రాదు - చందూరు మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్**

**అక్షరకలం, చందూరు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు గాను ఎంపిక చేసిన 7 రకాల సన్న వరి పంటలకు మాత్రమే క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు చందూరు మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వానకాలం సీజన్ ప్రారంభం నుంచే దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, అందులో భాగంగా బీపీటీ-5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638 (కూనారం సన్నలు), డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), కేఎన్ఎం-7715 రకాలను సాగు చేసిన రైతులందరూ తక్షణమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆయా షాపుల వద్దనే తమ వివరాలు నమోదు చేయించుకోవాలని, అలాగే సొంత విత్తనాలు ఉపయోగించిన రైతులు బోనస్ అర్హత కోసం తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను ( ఏ ఈ ఓ ) సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. చందూరు మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 10, 2026 లోగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, నిర్ణీత గడువు లోగా రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ప్రభుత్వం ఇచ్చే రూ.500 బోనస్ వర్తించదని, కాబట్టి రైతులందరూ కాలయాపన చేయకుండా త్వరపడాలని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ విజ్ఞప్తి చేశారు.

# నల్గొండలో కదం తొక్కిన ఉద్యోగులు

**-- డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం**

**--ప్రభుత్వానికి టీజీఈజేఏసీ హెచ్చరిక**

**--ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు**

**-- మహాధర్నా విజయవంతం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎన్జీవోల ఐక్య కార్యాచరణ సమితి (టీజీఈజేఏసీ) నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'మహాధర్నా' కార్యక్రమం విజయవంతమైంది. ఈ నిరసన మహాధర్నాకు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, గెజిటెడ్, క్లాస్--4 కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ.. నెలల తరబడి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నా పరిష్కారంలో జాప్యం జరగడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం తమ ఉద్దేశం కాదని, కానీ హక్కుల సాధనలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ధర్నా కేవలం హెచ్చరిక మాత్రమేనని, నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు..**

పీఆర్సీ అమలు.. కొత్త పీఆర్సీ (గ్రా=జ) ని వెంటనే అమలు చేయాలి. డీఏల విడుదల.. పెండింగ్‌లో ఉన్న 6 డీఏ లను తక్షణమే విడుదల చేయాలి.?బిల్లుల చెల్లింపు.. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిలవెంటనే క్లియర్ చేయాలి. ఓపీఎస్ పునరుద్ధరణ.. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.?మెరుగైన ఈహెచ్ఎస్.. కొత్త ఈహెచ్ఎస్ విధానాన్ని సక్రమంగా అమలు చేసి వైద్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి టీజీఈజేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి. యాదయ్య నాయకత్వం వహించగా, సంఘ నాయకులు నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, భిక్షం, వెంకటేశామ్, అంజిరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, రాంబాబు, యాకూబ్ నాయక్, యాదగిరి, జయరావు, జమీరుద్దీన్, జి. వెంకట్రెడ్డి, కె. మనోజ్ ప్రదీప్, రాములు, సత్యనారాయణ, శక్తీష్ చంద్ర, జనార్ధన్, పి. వెంకటేశం, హలీం, కాసీం, భిక్షపతి, సోమేశ్ కుమార్, విద్యాసాగర్, కరుణగౌడ్, రంధేవు, నరేశ్, రమ్యసుధ, సుమలత, సతీష్, మధు, లక్ష్మి, సునీత, షఫీ పాల్గొన్నారు. వీరితో పాటు టీఎన్జీవో, డిజిఓ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు, డిఆర్డిఏ పోలీస్, గురుకుల ఉపాధ్యాయుల జేఏసీ ప్రతినిధులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకపోతే తదుపరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీజీఈజేఏసీ స్పష్టం చేసింది.

# హైవేపై ప్రమాదాల నివారణే లక్ష్యం

**టాస్క్ ఫోర్స్ కమిటీ కీలక నిర్ణయాలు**

**హైవేపై ఆక్రమణలు తొలగించండి**

**నిబంధనలు దాటితే కఠిన చర్యలు**

**ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి**

**జాతీయ రహదారిపై హెవీ పెట్రోలింగ్**

**జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో కీలక ఆదేశాలు**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు హైవే పెట్రోలింగ్ పెంచడంతోపాటు, ప్రమాదాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా స్థాయి జాతీయ రహదారి టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు గురువారం స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ రహదారి జిల్లా టాస్క్ ఫోర్స్ ససమావేశంలో బుధవారం తెల్లవారు ఝామున సూర్యపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం మొదలుకొని, జాతీయ రహదారిపై సంభవిస్తున్న రహదారి ప్రమాదాల పై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సందర్భంగా స్థానిక సంస్థల ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించడంలో భాగంగా రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసే సూచిక బోర్డులతో పాటు, దాబాలు, హోటళ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై మరోసారి పూర్తిస్థాయిలో డ్రైవర్లు,ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. రోడ్డుకిరుపక్కల రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసే దాబాలు, హోటల్లు, వాహనాల కు గాలిని కొట్టే షాపులు, టీ కొట్లు, పాన్ డబ్బాల వంటివి రోడ్డుపై కాకుండా దూరంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని, ఇందుకు అవసరమైతే రోడ్డును ఆక్రమించి షాపులు ఏర్పాటు చేసుకున్న వారికి నోటీసులు ఇవ్వాలని, నోటీసులకు స్పందించకుంటే క్రేన్లు ఏర్పాటు చేసి తొలగించేలా చూడాలని అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రతి 30, 40 కిలోమీటర్లకు ఒకటి చొప్పున అంబులెన్స్, క్రేన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ప్రమాదాలు సంబంధించినప్పుడు అంబులెన్స్, ఆసుపత్రి సిబ్బంది, పోలీసు, హైవే పెట్రోల్ సిబ్బంది తో పాటు, సంబంధిత శాఖలందరూ స్పందించాల్సిన అవసరం ఉందని, అలాగే డ్రైవర్లు నిరంతరం డ్రైవింగ్ చేయడం వలన ఉదయం సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అలా కాకుండా ప్రతి 2 గంటలకు ఒకసారి ఆగి తిరిగి డ్రైవింగ్ చేసేలా అవగాహన కల్పించాలని, అంతేకాక 80 కిలోమీటర్లు మించి వేగం వెళ్లకుండా నియంత్రించాలని, ఎవరైనా రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన జరిమానాలు విధించాలని, ట్రక్కులకు, లారీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రక్ లే బేస్ లలో మాత్రమే వాహనాలు నిలిపేలా చూడాలని, నో పార్కింగ్ స్థలాలలో ఎట్టి పరిస్థితులలో వాహనాలు నిలపవద్దని, ఏదైనా ప్రమాదం జరిగి రహదారిపైనే వాహనాలు నిలిచిపోతే అక్కడ తప్పనిసరిగా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని, సర్వీస్ రోడ్ల నుంచి ప్రధాన రహదారికి కలిసే చోట, అలాగే ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నచోట, పార్కింగ్ స్థలాల వద్ద అవసరమైన బోర్డులు ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు సంభవించకుండా అన్ని నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతలో భాగంగా సీట్ బెల్ట్ , హెల్మెట్ ధరించాలని, రహదారులపై ప్రత్యేకించి జాతీయ రహదారిపై పెట్రోలింగ్ పెంచాలని ,1033 పై విస్తృత ప్రచారం కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి పెనాల్టీలు విధించాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ ,ఆర్ అండ్ బి, జాతీయ రహదారి, వైద్య ఆరోగ్య, పోలీస్,ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మార్కెట్ యార్డులో ధాన్యం చోరీ కేసు చేదించిన పోలీసులు

**-- 12 మందిపై కేసు నమోదు 11 మంది అరెస్ట్,**

**పరారీలో ఒకరు**

**రూ. 9.80 లక్షల నగదు,**

**11 ఫోన్లు, బొలెరో వాహనం స్వాధీనం**

**--వివరాలు వెల్లడించిన సీఐ రాము**

**అక్షరకలం చందూరు**

నల్లగొండ జిల్లా చందూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ప్రభుత్వ ధాన్యం చోరీ వ్యవహారాన్ని పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ధాన్యం దొంగతనానికి పాల్పడిన ముగ్గురితో పాటు, వారిని బెదిరించి రూ. 5 లక్షలు వసూలు చేసిన మరో ఎనిమిది మందిని (మొత్తం 11 మందిని) పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కేసు పూర్తి వివరాలను గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందూరు సీఐ టి. రాము, ఎస్ఐ జె. శివకుమార్ వెల్లడించారు.

**?చోరీ వెలుగులోకి వచ్చిందిలా..**

?చందూరు వ్యవసాయ మార్కెట్ గోదాంలో 2025--26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి సుమారు 25 వేల క్వింటాళ్ల ప్రభుత్వ ధాన్యాన్ని నిల్వ ఉంచారు. మిల్లుకు తరలించగా మిగిలిన 13 వేల క్వింటాళ్ల ధాన్యం గోదాంలో ఉండాలి. అయితే, గోదాం షట్టర్ తాళం వద్ద బస్తాలు చిందరవందరగా ఉండటాన్ని గుర్తించి లెక్కలు తీయగా, సుమారు రూ. 7 లక్షల విలువైన 600 నుంచి 700 ధాన్యం బస్తాలు మాయమైనట్లు తేలింది. దీనిపై గోదాం నిర్వాహకుడు తేలుకుంట్ల శ్రీనివాసులు ఈ నెల 22న ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ ప్రారంభించారు.

**డూప్లికేట్ తాళంతో ధాన్యం మాయం..**

?ప్రధాన నిందితుడు నాగిళ్ల ఆంజనేయులు చందూరు మార్కెట్‌లో వ్యాపారం చేస్తూ హమాలీగా కూడా పనిచేశాడు. రెండు నెలల క్రితం అతడికి గోదాం తాళం చిక్కడంతో, రాత్రి వేళల్లో బొమ్మోజు ప్రకాష్, మేతరి నాగేష్ ల సహాయంతో ధాన్యాన్ని బొలెరో వాహనంలో లోడ్ చేసి సూర్యాపేట మార్కెట్‌లో విక్రయించినట్లు విచారణలో తేలింది.

**-- బెదిరించి రూ. 5 లక్షల దోపిడీ..**

?జూలై 18న రాత్రి ఏ-1, ఏ-2లు ధాన్యం దొంగిలిస్తుండగా



చూసిన ఎనిమిది మంది (ఏ-4 నుంచి ఏ-11 వరకు) వారిని పట్టుకుని ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు పట్టిస్తామని బెదిరించి ఏ-1 నుంచి రూ. 5 లక్షలు వసూలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఏ-12 సంఘటనా స్థలానికి వచ్చి వెళ్లిపోయినట్లు, ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పచ్చదనమే జీవకోటికి ప్రాణాధారం: ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

అక్షరకలం దేవరకొండ

పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా డిండి మండలం కందుకూరు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎక్సైజ్ అధికారులు, స్థానిక రైతులతో కలిసి కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... భూతాపం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో కాలుష్య నివారణకు పచ్చదనం పెంచడమే ఏకైక శరణ్యమని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని, స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు




నాటాలని సూచించారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కేవలం మొక్కలు నాటడమే కాకుండా, గ్రామాల్లోని రైతులకు ఉపయోగకరంగా ఉండేలా తాటికోల్, కందుకూరు గ్రామాల రైతులకు ఈత, ఖర్జూర మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మొక్కల ద్వారా భవిష్యత్తులో రైతులకు ఆర్థికంగా కూడా ప్రయోజనం చేకూరుతుందని అధికారులు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను చెట్టుగా మార్చే వరకు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తాటికోల్ మరియు కందుకూరు గ్రామాల రైతులు, గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం కొరకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు..

## ఇచ్చుకో పుచ్చుకో దంచుకో అన్నవిధంగా వ్యవహరిస్తున్న అధికారులు..

## ఒకటి రెండు గ్రామాల్లో మినహా అంతటా నాసిరకం పనులే..!

## ప్రజాధనం వృధాపై కన్నెర్ర చేస్తున్న మానవ హక్కుల సంఘం .

తుంగతుర్తిఆగస్టు 27 (అక్షర కలం)




నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం వలన రోడ్లు త్వరగా దెబ్బతిని ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని మానవహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి విష్ణు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను మానవ హక్కుల సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు కొమ్ము జయరాజు తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు నాణ్యతలేని పనులు నిర్మాణాలు ప్రమాదాలకు దారితీసి, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయని ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని, నాణ్యత లోపాలు ఉన్నచోట బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కలిగి ఉండాలని ఉద్దేశంతో 20 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాంట్రాక్టర్లు మాత్రం స్వచ్ఛమైన ఇసుక సిమెంటు కంకర వాడకుండా నాణ్యత లేని దుబ్బ,మామూలు సిమెంటు,కంకరలను ఉపయోగించి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదే విధమైన సామాగ్రి ఉపయోగించి సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడితే కాంట్రాక్టు రద్దు చేసేంత వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి గ్రామ ప్రజలకు మేలు జరిగేలా చూడాలని అన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరి హక్కు పరిరక్షణకు ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి.. సర్పంచ్ మంజుల

తుంగతుర్తి ఆగస్టు 27 (అక్షర కలం,)




తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం ఓటర్ల జాబితా పునఃపరిశీలన, సవరణలు, అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణపై గ్రామ సభ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు సురక్షితంగా ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మరణించిన, డూప్లికేట్, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలిపోయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పేరు తొలగించే ముందు తగిన ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగితే తిరిగి నమోదు చేసుకునే విధానం, కొత్తగా 18 ఏళ్లు నిండిన వారి ఓటరు నమోదు, పేరు--వయస్సు--చిరునామా సవరణలు, అభ్యంతరాల గడువు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, బీఎల్లువార్డు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజల సందేహాలను అధికారులు నమోదు చేసి, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన వివరాలను తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

## --మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అండగా నిలబడతాననే భరోసా, సుఖాల్లో కలిసి ఆనందించాలనే ఆప్యాయత, ఎన్ని పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు తోడుగా ఉండాలనే నమ్మకమే రాఖీ పండుగ స్ఫూర్తి అని మంత్రి అన్నారు. రాఖీ పౌర్ణమి ప్రతి ఇంట్లో ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో ఆప్యాయతను నింపాలని... సోదర సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలు జీవితాంతం ఇలాగే కొనసాగాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

# మేమంతా క్షేమంగా ఉన్నాం: సతీష్ రెడ్డి

హైదరాబాద్,

భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక వందలాది మంది గల్లంతయ్యారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఆ జాబితాలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత్‌లోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర కలత చెందుతున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో టిబెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పందించారు. ఆయన తాము క్షేమంగా ఉన్నామని, తాము వరదల్లో చిక్కుకోలేదన్నారు. తాము ఉన్న ప్రాంతంలో వరదల ప్రభావం లేదని తెలిపారు. తామంతా క్షేమంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్ చేరుకుంటామని సతీష్ రెడ్డి చెప్పారు.

# ఘనంగా పిఆర్ ఫౌండేషన్ అధినేత శ్యాంసుందర్ జన్మదిన వేడుకలు



అక్షరకలం బీబీనగర్

పిఆర్ ఫౌండేషన్ అధినేత బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి శ్యామ్ సుందర్ రావు జన్మదిన పురస్కరించుకొని పొట్ట నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రం కొండమడుగు మెట్టు వద్ద శ్రీ మంగళ మైసమ్మ గుడి ఆవరణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొండమడుగు సర్పంచ్ శ్రీ కడెం పాండురంగం గారు ప్రారంభించారు వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు శ్యామ్ అన్న ఎన్నో జరుపుకోవాలని పి ఆర్ ఫౌండేషన్ ద్వారా మరియు శ్యామ్ ఆలోచనల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేశారని ఇకముందు కూడా ఎన్నో కార్యక్రమాలు చేసి భువనగిరి ప్రాంత ప్రజలకు మీ యొక్క సేవలు ఎల్లవేళలా చేయాలని కోరుకుంటున్నానుము ఈ యొక్క కార్యక్రమంలో భువనగిరి స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంపటి సుదర్శన్, చెవ్వగొని గణేష్, బరిగల రవికుమార్, పొట్ట మహేష్, పొట్ట భాస్కర్ ,పంజాల ప్రవీణ్ గౌడ్, సురకంటి హరిప్రసాద్ రెడ్డి, పొట్ట లింగం, పొట్ట మధు,పొట్ట సాయి తేజ,కౌశిక్ పటేల్, చిన్ను, శివ తదితరులు పాల్గొన్నారు.

# కేజీ బీవీ ని సందర్శించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

## --విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గురువారం సందర్శించారు. పాఠశాలలోని విద్యా, వసతి మరియు సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, భోజనం, వసతి, తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదికి వెళ్లి వారితో సరదాగా ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని, పాఠశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులను వదిలితే కఠిన చర్యలు

## -- మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్లగొండ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులు, వీధుల్లో పశువులను విచ్చలవిడిగా వదిలివేయడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీ కృష్ణ తెలిపారు. ?రోడ్లపై పశువులు సంచరించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు, పశువులు అకస్మాత్తుగా వాహనాల ముందుకు రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలకుండా తమ సొంత స్థలాల్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలే యజమానులకు నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేసి, 7 రోజులలోపు పశువులను రోడ్లపైకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించనున్నట్లు తెలిపారు. ?7 రోజుల గడువు అనంతరం కూడా పశువులను రోడ్లపైకి వదిలినట్లయితే, సంబంధిత యజమానులపై మున్సిపల్ చట్టం-2019 ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ?అదేవిధంగా, రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుకొని గోశాలలకు తరలించడంతో పాటు, పశువుల యజమానులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ కోరారు.



# కానరాని రైతులు

## - రైతుల్లేని అవగాహన సదస్సు..

## ఖాళీ కుర్చీలతో 'ఎఫ్ఎఫ్ఎస్' ప్రచారం....

## - అధికారుల సమాచార లోపంతో రైతు వేదిక వెలవెల....

## - 11 గంటల వరకు రైతుల జాడే లేదు..

## - కార్యాలయానికి వచ్చిన నలుగురిని కూర్చోబెట్టి సదస్సు పూర్తి చేసినట్లు ప్రచారం....

కొల్చారం, ఆగస్టు 27( అక్షర కలం)

నూతన ఫర్టిలైజర్ వ్యవస్థ (ఎఫ్ఎఫ్ఎస్ యాప్)పై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కొల్చారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు రైతుల్లేకుండా ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. యాప్ వినియోగంపై అవగాహన లేక రైతులు ఇప్పటికే యూరియా బుకింగ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, అవగాహన సదస్సుకు రైతులను రప్పించడంలోనే అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకువచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాల్సి ఉండగా, యాప్‌పై సరైన అవగాహన లేక అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ గురువారం ఉదయం 10.30 గంటలకు కొల్చారం రైతు వేదికలో ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది. అయితే సదస్సు నిర్వహణపై రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో అధికారులు విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయానికి రైతు వేదికకు ఒక్క రైతు కూడా హాజరుకాకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి. సుమారు 11 గంటల వరకు రైతుల కోసం ఎదురుచూసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోయినట్లు తెలిసింది.

### - నలుగురితోనే అవగాహన సదస్సా....

వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన నలుగురు రైతులను రైతు వేదికలో కూర్చోబెట్టి వారికి యాప్‌పై అవగాహన కల్పించి సదస్సు నిర్వహించినట్లు చూపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు విస్తృతంగా సమాచారం అందించి వారి సమస్యలను తెలుసుకోవాల్సిన



అధికారులు, తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని ముగించారంటూ పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూరియా బుకింగ్‌లో రైతులు ఇబ్బందులు పడుతున్నా.. వారిని పిలిచి అవగాహన కల్పించాల్సిన సదస్సే ఖాళీ కుర్చీలతో సాగడం వ్యవసాయ శాఖ పనితీరుకు నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి, తుక్కాపూర్ ఏఈఓ అమృత్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# చట్టబద్ధమైన దత్తతతే సురక్షితం.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

## - కలెక్టర్ సమక్షంలో బాలికను దత్తత తీసుకున్న దంపతులు...

**మెదక్, ఆగస్టు 27( అక్షర కలం )**

బాలల సంక్షేమం, సంరక్షణలో భాగంగా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ సమక్షంలో హైదరాబాద్ కు చెందిన దంపతులు బాలల సదన్ లో 11 సంవత్సరాల బాలిక అపర్ణను చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా తమ కుటుంబంలోకి స్వీకరించారు. 2025 లో ప్రభుత్వ పోర్టల్ మిషన్ వాత్సల్య ద్వారా చట్టబద్ధ దత్తత కోసం హైదరాబాద్ కు చెందిన దంపతులిద్దరూ దరఖాస్తు చేసుకున్నారన్నారు.బాలల సంక్షేమానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తూ, అధికారిక ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవడం ద్వారా బాలలకు సురక్షితమైన, ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణాన్ని కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. దత్తత తీసుకునే తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను, సంబంధిత అధికారుల మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. చట్టబద్ధమైన



దత్తత ప్రక్రియ ద్వారా బాలల భవిష్యత్తుకు భద్రత కల్పించడంతో పాటు, వారికి కుటుంబ ప్రేమ, ఆప్యాయత, విద్య, సంరక్షణ అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. బాలలను చట్టవిరుద్ధంగా దత్తత తీసుకోవడం లేదా ఇవ్వడం చేయరాదని, దత్తతకు సంబంధించి ఎలాంటి అనధికార మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం దత్తత తీసున్న బాలిక బాగోగులను ప్రతి 6 నెలలకు ఒక సారి పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా బాలికను దత్తత తీసుకున్న దంపతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. బాలికకు మంచి భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, డి సి పి ఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలి.... - ఆర్ డి వో రమాదేవి....



**మెదక్, ఆగస్టు 27(అక్షర కలం)**

ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలనీ ఆర్ డి వో రమాదేవి అన్నారు.గురువారం ఓటరు జాబితాలోని వివరాల పరిశీలన, సవరణల అంశాలపై మెదక్ పట్టణంలోని 133,134 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆర్ డి ఓ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ రమాదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఫారం--6 సమర్పించాలని వారు సూచించారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫోటో, బంధుత్వం తదితర వివరాల్లో సవరణలు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు, బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, సంబంధిత అధికారులు ఓటరు జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా, చేగుంట మండల ప్రజలకు.... - చందాయిపేట గ్రామ ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు... - మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్ గారు.....



**మెదక్, ఆగస్టు 27(అక్షర కలం)**

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్ అన్నారు. చేగుంట మండల మరియు చందాయిపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే పండగ రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని తెలిపారు. అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్లవేళలా అండగా నిలబడుతారనే భరోసాభావన రాఖీ పండుగలో ఇమిడి ఉందని భాగ్యరాజ్ గారు అన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు,రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగ ప్రజల్లో సహోదర భావం మరింతగా పరిడవిల్లాలని స్వర్ణలత భాగ్యరాజ్ గారు ఆకాంక్షించారు. ఈ రక్షా బంధన్ ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే చిరస్థాయిగా కొనసాగాలని కోరుకుంటున్నన్నారు.

# రక్షాబంధన్ రాఖీ ఆత్మీయతా రక్షణకవచం

**సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 27:**

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని గురువారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో రాఖీ రక్షణ కవచం రాఖీపున్నమి చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి అక్కాచెల్లి అన్నాతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి రక్షణ కవచం రక్షాబంధన్ అని తరతరాలుగా భారతదేశ సంస్కృతులు ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత అన్నా చెల్లెల




అనుబంధాలు ప్రేమానురాగాలు వాచ్చల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ నిలువెల్లా పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి సంప్రదాయం ఆచార వ్యవహారాలు ఉమ్మడి కుటుంభం భిన్నత్వంలో ఏకత్వం ఐక్యత వారిని మంత్ర ముగ్ధులను చేస్తున్నవని, మన సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు శాంతి భద్రతలు సౌభాగ్యాలు ఐకమత్యం, రక్షణ కవచంగా పెంపొందించాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు.ఈకార్యక్రమంలోఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, మహ్మద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు .. వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 27:**



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే పండగ రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు.అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్లవేళలా అండగా నిలబడుతారనే భరోసాభావన రాఖీ పండుగలో ఇమిడి ఉందని వంగ రాజేశ్వర్ రెడ్డిఅన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగ ప్రజల్లో సహోదర భావం మరింతగా పరిడవిల్లాలని పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ రక్షా బంధన్ ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే చిరస్థాయిగా కొనసాగాలని కోరుకుంటున్నన్నారు.

# సమర శంఖారావం విజయవంతం చేయండి

**తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు స్వేచ్ఛ సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 27:**



శనివారం రోజున దివ్యాంగుల అందరం కలిసి మన రాష్ట్ర వ్యాప్తంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల దివ్యాంగుల మం దిరం కలిసి ఒకటే మాట ఒకటే బాటగా మనకోసం ముందు కొస్తున్న హరీష్ అన్న ఆదేశాల మేరకు ఎల్బీనగర్ కు శనివారం ఉదయం 8 గంటల వరకు మన హరీష్ అన్న క్యాంప్ ఆఫీస్ వద్దకు హాజరు కాగలరని నా యొక్క మనవి ఇట్లు తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు స్వేచ్ఛ సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ అందరికీ నమస్కారం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పట్ల అవలంబిస్తున్న విధానాన్ని నిరసిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల కోసం "సమర శంఖారావం" నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 29-08-2026, శనివారం ఉదయం 10:00 గంటలకు ?? +ూ= కన్వెన్షన్ హాల్, హస్తినాపురం నందు గౌరవ ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శంఖారావం నిర్వహించబడుతుంది. దివ్యాంగుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఒక్కటై, ఒక్క గొంతుకై తమ స్వరాన్ని వినిపించాల్సిన సమయం ఇది. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, దివ్యాంగుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ సమర శంఖారావానికి ప్రతి ఒక్క దివ్యాంగ సోదరుడు, సోదరి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మా మనవి.ఈ కార్యక్రమానికి సంఘీభావంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,సబితా ఇంద్రారెడ్డి తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.

# ఏజెన్సీఏరియాగిరిజనకుటుంబాలకు రాఖీపౌర్ణమిశుభాకాంక్షలు... ఐటిడిఏ పి ఓ బి రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖి పండుగని, ఈ పండుగను ఆదివాసి గిరిజనులు ప్రేమానురాగాలతోజరుపుకుంటారని,రాఖి పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లో నివసిస్తున్నగిరిజనులకు అన్నా,చెల్లెలు,విద్యార్థిని,విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష , ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.




# హరీష్ రావు అరెస్ట్‌పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

## ప్రభుత్వ తీరును మార్చుకోకుంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు కోల రమేష్ గౌడ్

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 27:**

ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి అనుమతి తీసుకున్నప్పటికీ బీఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు, ప్రతిపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అవమానకరంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం, పోలీసులు అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌తో కలిసి సొసైటీ చైర్మన్ కోల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రజల్లో అనేక సమస్యలు, ఆందోళనలు నెలకొంటున్నాయని ఆరోపించారు. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఉద్యోగుల సమస్యలపై నిరసన కార్యక్రమానికి



ప్రభుత్వ అనుమతి ఉన్నప్పటికీ అరెస్టులు చేయడం ఏమిటని కోల రమేష్ ప్రశ్నించారు.ప్రజా సమస్యలను ప్రభుత్వంసానుకూలంగాపరిష్కరించాల్సింది పోయి, నిరసనలను అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. హరీష్ రావు ఒక ప్రజాప్రతినిధిగా, ప్రతిపక్ష ఉపనేతగా ఉన్నప్పటికీ ఆయన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాకుండా, సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులు, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు ఇలాగే కొనసాగితే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని కోల రమేష్ గౌడ్ హెచ్చరించారు.తెలంగాణ ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని కోల రమేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కోల రమేశ్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, బెదురు తిరుపతి , రెడ్డి యా దగిరి, సాయి శరణ్, పడిగె ప్రశాంత్ , శిలాపూర్ రాజు, రామంచ రమేశ్, పిట్ల రాకేష్, బెజ్జంకి తిరుపతి, కూర్మ నరేశ్, అప్పల శేఖర్, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

**అవగాహనా కల్పించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 27:**

ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం అని దానిని ఎవరు కోల్పోవద్దని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనం పల్లీ హన్మంత్ రావు ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో నిర్వహించిన స్ ఐ ర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునే ప్రక్రియలో చిన్న చిన్న తప్పులు ఉండి బి ల్ ఏ లు నోటిస్ అందుకున్న ఓటర్లు వెంటనే సంబంధిత బి ల్ ఏ ల సహాయంతోసరిచేసుకోవలన్నారు.అనంతరం రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొనీ లబ్ధిదారులందరికి స్మార్ట్ రెషన్ కార్డు లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభలా మనెమ్మ, తహసీల్దార్ సలీమ్, ర్ ఐ రమేష్ జి పి వో కవిత, గ్రామ సెక్రటరీ బాలు,ఉప సర్పంచ్ కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, మహంకాళి యాదగిరి, కుంభలా శేఖర్, వంతడుపుల బాబు, బోయిని రాకేష్, బి ల్ ఏ లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నరు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# 31న కలెక్టరేట్ వద్ద ధర్నా

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు..

**అక్షర కలం/ ఖమ్మం నగరం :**

ఖమ్మం ప్రభుత్వాసుపత్రి ని సూపర్ స్పెషాలిటీ వైద్య శాల గా ఆదునీకరించాలి. జిల్లా కేంద్రం లో ఈఎన్టి హాస్పటల్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. రైతు బీమా పథకాన్ని కొనసాగించాలి. సమస్యల పరిష్కారం కోసం 31న కలక్టరేట్ వద్ద ధర్నా. విలేకర్ల సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర నవ తెలంగాణ గాంధీ చౌక్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా వెయ్యి పడకలు కేటాయించి అప్ గ్రేడ్ చెయ్యాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు కీలకమైన విద్యా,వైద్య రంగాలపై తమ ప్రజాసంఘాల ఆద్వర్యంలో సర్వే నిర్వహించామని,ఈ సర్వే లో ప్రభుత్వ వైద్య రంగం పడకే సినట్లు తమ దృష్టి కి వచ్చిందన్నారు. జిల్లా ప్రభుత్వ హాస్పటల్ తో పాటు 55 వైద్య సెంటర్లు ఉన్న జిల్లాలో ప్రస్తుత వర్షాకాల సీజన్ లో మౌలిక వసతులు లేక ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారు అని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎం ఆర్ ఐ నీ ఆపరేట్ చేసేందుకు కనీసం ఆపరేటర్ లేరని దీనివల్ల ప్రజలు బయట చేయించుకొని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిల్లాలో కనీస సౌకర్యాలు లేకపోవడంవల్ల 70శాతం మంది ప్రజలు ప్రవేట్ వైద్య శాలలనే ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్పటల్ లోప్రజల రోగాలకి 6వేలు ఖర్చు అయితే ప్రవేట్ ఆసుపత్రి లో 60వేలు అవుతుందని,దీంతో పేద ప్రజలు వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రి ల్లో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా వున్నదని,జిల్లా కేంద్ర ఆసుపత్రి లో ఉన్న కొద్దిమంది కి కూడా జీతాలు నెల నెల ఇవ్వడంలేదన్నారు. వైద్యులు కూడా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఈ ప్రభావం ఆసుపత్రికి వచ్చే రోగుల పై పడుతుందన్నారు. గ్రామాలలో ఉన్న ఒక్క డాక్టర్ కి మరో రెండు చోట్ల ఇన్చార్జి ఇస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలను ఆసరా గా చేసుకొని ప్రవేట్ వైద్యశాలలు ప్రజల ను ఇష్టానుసారం గా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఈఎన్టి హాస్పటల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక విద్యా రంగానికి వస్తే ప్రభుత్వం దృష్టి సారించక పోవడం వల్ల సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల 70 శాతం మంది విద్యార్థులు ప్రవేట్ పాఠశాలల్లో నే తప్పక చేరుతున్నారన్నారు. పాఠశాలల్లో సరిపడ గదులు లేవని,బాలికలకు మూత్ర శాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వం ఇస్తామన్న పెన్షన్ లను వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు సంఘాల ఆందోళన ఫలితంగా కేసిఆర్ ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేసిందని,కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని నిలుపుదల చేసిందని దుయ్య బట్టారు. వెంటనే ప్రీమియం చెల్లించి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల31న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమ పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు,అభిమానులు,సానుభూతి పరులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై.విక్రం,మాదినేని రమేష్,యర్రా శ్రీనివాస రావు, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మంజిల్లా కలెక్టరేట్ లో మహా ధర్నా



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పెండింగ్ డిఏల విడుదల పిఆర్సి ని అమలుపరచడం పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ లాంటి దీర్ఘకాలికంగా ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘ బాధ్యులు ప్రాథమిక సభ్యులు జిల్లాలోని అన్ని రకాల డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొని మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## "ఉద్యోగాలంటూ ఎర."

**అక్షర కలం / భద్రాచలం**

నకిలీ నియామక పత్రాలతో బురిడీ రూ.5--8 కోట్ల అప్పులంటూ ప్రచారం భద్రాచలంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు ఎర వేసిన వ్యవహారం కలకలం రేపుతోంది. ఐటీసీ, జెన్కోలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసి, నకిలీ నియామక పత్రాలు అందజేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని ఓ ఎమ్మెల్యే పీఏగా పనిచేస్తున్న వ్యక్తి పేరుఈవ్యవహారంలో వినిపిస్తుండటంతో చర్చ మరింత ముదిరింది. ఉద్యోగం వస్తుందన్న ఆశతో అప్పులు చేసి మరీ లక్షల రూపాయలు చెల్లించిన బాధితులు. నియామక పత్రాలు నకిలీవని తేలడంతో లబోదిబోమంటున్నట్లు సమాచారం. అసలు ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు? ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎంత మొత్తం చేతులు మారింది? నకిలీ పత్రాలు ఎక్కడ తయారయ్యాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఉద్యోగాల ఆశ చూపి నిరుద్యోగుల నుంచి భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు భద్రాచలంలో కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లాలోని ఒక ఎమ్మెల్యే పీఏగా పనిచేస్తున్న వ్యక్తి పేరు చుట్టూ స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఐటీసీ, జెన్కో లో ఉద్యోగాలంటూ ఎరా చూపించి పలువురు నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకున్నట్లుప్రచారం జరుగుతుండగా, ప్రస్తుతం సదరు వ్యక్తి అందుబాటులో లేరన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో నిరుద్యోగులు అప్పులు చేసి మరీ 5 నుంచి 15 లక్షల వరకు డబ్బులు చెల్లించినట్లు తెలుస్తోంది. డబ్బులు తీసుకున్న వారికి నకిలీ నియామక పత్రాలు అందజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



వాటిని నిజమైనవేనని నమ్మిన బాధితులు సంబంధిత సంస్థలకు వెళ్లగా, అధికారులు పరిశీలించి అవి నకిలీ పత్రాలని తేల్చడంతో నిర్ఘాంతపోయినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో, సదరు వ్యక్తిని ఎమ్మెల్యే కూడా హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకోవడం, నకిలీ నియామక పత్రాల వ్యవహారంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు సదరు వ్యక్తి రూ.5 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు అప్పులు చేశారనే ప్రచారం కూడా స్థానికంగా జోరుగా సాగుతోంది. ఉద్యోగాల పేరుతో వసూలు చేసిన డబ్బులు, ఇతర అప్పులు కలిపి ఈ మొత్తం ఎంతవరకు ఉందన్నది విచారణలో తేలాల్సి ఉంది.

### నకిలీ పత్రాలు ఎక్కడివి.

ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఎక్కువ శాతం మంది నిరుద్యోగులను మోసం చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ వ్యవహారంలో ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎంత మొత్తంలో డబ్బులు చేతులు మారాయి? నకిలీ నియామక పత్రాలు ఎక్కడ తయారయ్యాయి? వాటి వెనుక మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది. ఎవరికి అనుమానం రానంతగా నకిలీ నియామక పత్రాలు తయారు చేయడం, దాని వెనక ఎవరు హస్తముంది అనేది కీలకము కానుంది. నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసి, నకిలీ నియామక పత్రాలతో మోసం చేసినట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని బాధితులు కోరుతున్నారు.

## స్నేహశీలి రాయపాటి రవి మృతి బాధాకరం

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు




**అక్షర కలం/ కారేపల్లి : కారేపల్లి, ఆగస్టు 27:**

అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, అందరితో కలివిడిగా ఉండే స్నేహశీలి రాయపాటి రవి మృతి బాధాకరమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. గతం 6 సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన రాయపాటి రవి (55) దశదినకర్మ కార్యక్రమం గురువారం గాంధీనగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాయపాటి రవి మృదుస్వభావి, స్నేహశీలిగా అందరితో ఆప్యాయంగా మెలిగేవారని అన్నారు. భారీ రోడ్డు ప్రమాదం, గాయాలతో తీవ్రమైన అనారోగ్యానికి గురైనప్పటికీ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులను లెక్కచేయకుండా వైద్యం అందించారని తెలిపారు. అయినప్పటికీ పూర్తిగా కోలుకోక మృతి చెందడం కుటుంబ సభ్యులకు తీరని లోటు, బాధాకరమైన విషయమని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. మృతుడు రవికి తల్లి పద్మ, భార్య అనంతలక్ష్మి, కుమారుడు సాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, మన్నేపల్లి పద్మ, న్యాయవాది ఎస్. వెంకటనర్సయ్య, శ్రీనిధి జగన్ గ్రామ పెద్దలు కర్నాటి ఆనందరావు, కేసగాని రామ్మూర్తి, కాపా చంద్రశేఖర్, పెనక సత్యం, కళ్యాణపు శ్రీనివాసరావు, కాప ప్రభాకర్, కర్నాటి సీతారాములు, భాస్కర్, సింగు వెంకటేశ్వర్లు,పోలూరి రామారావు, గడిపర్తి వీరభద్రం, అడప పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు,నామ బుచ్చయ్య, భూక్య రంగారావు, చావా శ్రీనివాసరావు బంధుమిత్రులు, ప్రజాప్రతినిధు గ్రామస్తులు తదితరులు పాల్గొని రాయపాటి రవికి నివాళులర్పించారు.

## ఆటలు ఆత్మస్థైర్యాన్ని పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి.

**----- ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి ఎం. ఉమాశంకర్.**

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

విద్యార్థులు ఆత్మన్యూనతా భావాన్ని అధిగమించి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు ఆటలు ఎంతో దోహదం పడతాయని శారీరక పటుత్వం తో పాటుగా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని దివ్యాంగుల ఆటలు పోటీల కార్యక్రమం లో పాలు పంచుకోవడం తన అదృష్టమని ఇల్లందు మండలం విద్యాధికారి ఎమ్.ఉమాశంకర్ తెలిపారు. దివ్యాంగ బాల బాలికలకు మండల స్థాయి ఆటల పోటీలను జేబీఎస్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో భవిత సెంటర్ ఇ పి ఆర్ పి లు రవికిరణ్, సుమ సహకారంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పోటీల్లో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీ నిర్వహించి విజేత అయినటువంటి విద్యార్థులకు గురువారం జరిగిన కార్యక్రమంలో బహుమతులకు అందజేసారు. పాఠశాల ఏఐపిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కవిత, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేంద్రప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లపు వారి వివాహ వేడుకకు హాజరైన మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ..

**- ఈ వివాహ శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పల్లపు ఉపేందర్ - కళావతి దంపతుల ముద్దుల కుమార్తె ప్రవళిక వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను



ఆశీర్వదించారు. వారి భావి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో మంత్రి తో పాటు "చల్లా కృష్ణ" పలువురు స్థానిక నాయకులు, బంధుమిత్రులు అక్షింతలు వేసి వారి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తూ కొత్త జంటకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక ఓటును కాపాడుకుందాం. సర్పంచ్ చందావత్ రమేష్ బాబు.

**ఆక్షర కలం ఇల్లందు ప్రతినిధి,:-**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సంధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీటీ సంధ్య, సర్పంచ్ రమేష్ బాబు, మాట్లాడుతూ 2026 ఓటరు జాబితా లో నమోదు కాకుండా ఉన్న (నో మ్యాపింగ్ ) ఓటరు నమోదు కు కావాల్సిన పత్రాలు గురించి అవగాహనా కల్పించారు, 2026 ఓటరు జాబితా లొ ఉన్న తప్పుల సవరణకు కావాల్సిన పత్రాలు పై అవగాహన. కలిపిస్తూ,ఎవరికైతే నోటీసు లు వచ్చాయో వారు తప్పకుండా సంబంధిత పత్రాలతో బి. ఎల్. ఓ లను సంప్రదించాలని కోరారు. ఈ గ్రామ సభకు వార్డు సభ్యులు హరిసింగ్, సదా, సౌజన్య, వసంత,రాజకీయ పార్టీల నాయకులు అబ్దుల్ నభి, ఎట్టి హరికృష్ణ, పూనెం సురేందర్ వడ్ల శ్రీను,లాలు, కాశీ కుమార్,బి ఎల్. ఓ లు కారం పద్మ, జి పద్మావతి,బి.ఎల్.ఏ లు వంశీ,రాజు, మోహన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నరు.



## ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది పనితీరును పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్




ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్టర్ అధికారులు, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మనోజ్ మెరుపు

### అండర్-14 విభాగంలో ద్వితీయ స్థానం.. ఎర్రవల్లి శ్రీ సరస్వతి స్కూల్‌కు గర్వకారణం

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థి టి. మనోజ్ సత్తాచాటాడు. అండర్-14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకం సాధించడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 26, 27 తేదీల్లో హనుమకొండలోని జె.ఎన్. స్టేడియంలో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మనోజ్ ఈ ఘనత సాధించాడు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని అందుకున్నాడు.



మనోజ్ విజయంపై పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శివకుమార్ అభినందనలు తెలిపారు. క్రీడల్లో విద్యార్థులు రాణించేందుకు పాఠశాల తరఫున ప్రోత్సాహం, అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనోజ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మనోజ్ విజయానికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ కుమార్, అశోక్, రమేష్‌లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# దౌదర్‌పల్లి వార్డులో బూత్ స్థాయి అధికారులకు ఘన సన్మానం

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వార్డు సభ నిర్వహించారు

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**



గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు దౌదర్‌పల్లిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలన, ఓటర్ల వివరాల సవరణ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డు సభ అనంతరం ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన బూత్ స్థాయి అధికారులు చిట్టెమ్మ, పద్మావతిలను వార్డు కౌన్సిలర్ టీ.ఎన్.ఆర్. జగదీశ్ ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ టీ.ఎన్.ఆర్. జగదీశ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో విలువైనదని అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ, అవసరమైన దరఖాస్తు పత్రాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేశారని తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో ప్రతి ఓటరుకు సంబంధించిన పేరు, ఫొటో, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించడం, మార్పులు అవసరమైన చోట వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో బూత్ స్థాయి అధికారులు ఎంతో బాధ్యతగా వ్యవహరించారని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు, మరణించిన వారి పేర్లు లేదా చిరునామా మారిన వారి వివరాలను నిబంధనల ప్రకారం సరిచేయడం వంటి అంశాల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కౌన్సిలర్ కోరారు. ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఫొటో తదితర వివరాలను ప్రతి ఒక్కరూ స్వయంగా పరిశీలించుకోవాలని సూచించారు. వార్డు సభలో స్థానిక ప్రజలు తమకు సంబంధించిన ఓటరు జాబితా వివరాలపై పలు విషయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న బూత్ స్థాయి అధికారులు చిట్టెమ్మ, పద్మావతిల సేవలను గుర్తించి సన్మానించడం సంతోషంగా ఉందని కౌన్సిలర్ టీ.ఎన్.ఆర్. జగదీశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, మనోజ్, నాగరాజు, దౌలన్న, జగ్గు నరసింహ, దడవాయి నరసింహులు, పెద్దింటి లచ్చితో పాటు వార్డు పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గద్వాల టౌన్‌లో గంజాయి కలకలం.పోలీసుల ప్రత్యేక నిఘా

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

కలెక్టరేట్ సమీపంలోని షెడ్డుపై ఆకస్మిక దాడి..అదుపులో ఒక్కరు

గద్వాల జిల్లా కేంద్రంలో గంజాయి కలకలం రేపింది. గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఓ షెడ్డులో కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారం మేరకు గద్వాల టౌన్ పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.టౌన్ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి షెడ్డుపై దాడి చేసి అక్కడ ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద కొంత గంజాయి లభించినట్లు సమాచారం. అనంతరం వారిని విచారణ నిమిత్తం గద్వాల టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.పోలీసుల ప్రాథమిక విచారణలో అదుపులోకి తీసుకున్న ముగ్గురు ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలుగా గుర్తించినట్లు తెలిసింది. ఉపాధి నిమిత్తం గద్వాలకు వచ్చిన వీరు గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎవరైనా సరఫరా చేస్తున్నారా? దీని వెనుక ముఠా ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.జిల్లా కేంద్రంలో గంజాయి వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. అక్రమ మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఆరు డీఏలు వెంటనే విడుదల చేయాలి టీజీఈజేఏసీ



**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల లో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఐడీఓసీ కార్యాలయం ఎదుట బుధవారం మహాధర్నా నిర్వహించారు. జిల్లా చైర్మన్ నాగార్జున గౌడ్, కో-చైర్మన్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2వ వేతన సవరణ సంఘం (2వ పీఆర్సీ) నివేదికను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన ఆరు డీఏలను విడుదల చేయాలని కోరారు.ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అలాగే న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఎన్ఈహెచ్ఎస్)ను ఉద్యోగులకు పూర్తి స్థాయిలో, సమర్థవంతంగా అమలు చేసి అవసరమైన మార్గదర్శకాలు, సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నాలో టీజీఈజేఏసీ జోగులాంబ గద్వాల జిల్లా వివిధ శాఖల కన్వీనర్లు, కో-కన్వీనర్లు బీజపూర్ ఆనంద్, రమేష్, ఇరిగేషన్ విభాగం విష్ణు, సీపీఎస్ నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, యునుస్ పాషా, వేణుగోపాల్, యుగేందర్, బుచ్చన్న, జయచంద్ర, ప్రభాకర్ శాస్త్రి, లక్ష్మన్న, లక్ష్మారెడ్డి, సుజాత, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులు పాఠశాలలను పర్యవేక్షించాలి.

**ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడకుంటే తగు చర్యలు.**

**విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను తరచు సందర్శిస్తూ అక్కడి కార్యకలాపాలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లాలో విద్యాశాఖ పనితీరుపై గురువారం కలెక్టర్ తన చాంబర్ నుంచి అన్ని మండలాల ఎంఈఓ లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులతో వెబ్ ఎక్స్ మీట్ ద్వారా సమీక్షించారు. పదేపదే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్నారు. ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్ ఆన్‌బోర్డింగ్, విద్యార్థుల నమోదు, డ్రాప్‌బాక్స్ పెండింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలోని 87 ఎఫ్ఎల్ఎన్ కాంపొనెంట్ పాఠశాలల్లో విద్యార్థుల వారీగా అభ్యసన ఫలితాలను నమోదు చేసి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన బేస్‌లైన్ అసెస్‌మెంట్ ఫలితాలను సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయ సమావేశాల్లో చర్చించి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో, ఏ సామర్థ్యంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించి, మూడు నెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అవసరమైన వారికి రెమిడియల్, అదనపు తరగతులు నిర్వహించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు.జిల్లాలో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. సుమారు 6 వేల మంది విద్యార్థులను ఇంకా పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందని తెలిపారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కొత్తగా విద్యార్థుల నమోదును పెంచాలని ఆదేశించారు. ఎంఈఓలు, సీహెచ్ఎంల పాఠశాల సందర్శనలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఎఫ్ఎల్ఎన్ నమోదు, హాజరు, తదితర అంశాలను పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయుడి పేరు, హోదా, బోధిస్తున్న సబ్జెక్టు, విద్యార్హతలు,



బీఈడీ, డీఈడీ వంటి వృత్తిపరమైన అర్హతలు, అదనపు డిగ్రీలు, ప్రత్యేక శిక్షణలు, ఇతర నైపుణ్యాల వివరాలను సేకరించాలని తెలిపారు. పాఠశాల వారీగా ఉన్న ఉపాధ్యాయుల సంఖ్య, గూగుల్ ఫారంలో నమోదైన వివరాల సంఖ్య సరిపోలేలా చూసి ఏ ఒక్క ఉపాధ్యాయుడి వివరాలు మిస్ కాకుండా డేటాను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూర్తయిన యూనిఫాంలను ఆగస్టు 31లోగా విద్యార్థులందరికీ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన వాటికి అవసరమైన చర్యలు తీసుకుని పంపిణీని పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల పనితీరు రాబోయే రోజుల్లో గణనీయంగా మెరుగుపడాలని, లేదంటే తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు ప్రసాద్, మైఖేల్, కర్రెప్ప, ఎంఈఓ లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిల పాల్గొన్నారు.

## అక్రమ బ్లాస్టింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**భారత్‌మాల ప్రాజెక్టు క్రషర్‌తో రైతులు, ప్రజలకు ఇబ్బందులు: గొంగళ్ల రంజిత్‌కుమార్**

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం సల్కాపురం గ్రామ పరిధిలో భారత్‌మాల ప్రాజెక్టుకు సంబంధించిన క్రషర్ మిషన్, బ్లాస్టింగ్ కారణంగా రైతులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు.బ్లాస్టింగ్ కారణంగా తన వ్యవసాయ భూమి, బోరు ప్రభావితమవుతున్నాయని అధికారులకు పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని ఆరోపిస్తూ పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సల్కాపురం గ్రామానికి చెందిన రైతు యేసును రంజిత్‌కుమార్ పరామర్శించారు. గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యేసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రంజిత్‌కుమార్



మాట్లాడుతూ.. యేసు తన పట్టా భూమిలో సుమారు మూడు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఆయన వ్యవసాయ భూమికి సమీపంలో భారత్‌మాల ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్టర్ బ్లాస్టింగ్ నిర్వహించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. క్రషర్ నిర్వహణతో పాటు తరచూ బ్లాస్టింగ్ చేపట్టడం వల్ల 100 మందికి పైగా రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.బ్లాస్టింగ్ సమయంలో రాళ్లు ఎగిరిపడటంతో పాటు భారీ ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో ప్రజలు, రైతుల భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. దుమ్ము, ప్రకంపనల ప్రభావం వ్యవసాయ భూములపై పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రైతుల ఫిర్యాదులపై అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. బ్లాస్టింగ్ అనుమతులు, భద్రతా ప్రమాణాలు, రైతుల పంటలు, బోర్లపై ప్రభావం వంటి అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగే పరిస్థితులు ఉన్నాయా లేదా అన్నది అధికారులు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.సమస్యపై ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రంజిత్‌కుమార్ కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సల్కాపురంలో ఆందోళన చేపడతామని, అవసరమైతే రైతుల తరఫున న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బుచ్చిబాబు, కార్తీక్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సరిత తిరుపతయ్య

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర చేపలు, గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరయ్యారు. ఏ. నాగరాజు, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు డాక్టర్ చరణ్ తేజ వివాహ వేడుకలో సరిత తిరుపతయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుక సందర్భంగా నూతన దంపతులను అభినందించిన సరిత తిరుపతయ్య, ఇరు కుటుంబాల మధ్య ఏర్పడిన ఈ కొత్త బంధం ప్రేమానురాగాలతో మరింత బలపడాలని కోరుకున్నారు. నూతన జీవితంలో వధూవరులు పరస్పర అవగాహనతో, ఆప్యాయతతో ముందుకు సాగుతూ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు సరిత తిరుపతయ్యను ఆత్మీయంగా ఆహ్వానించారు. వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించినందుకు కుటుంబ సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న రైతులకే పంట బోనస్ వర్తింపు :

**నారాయణపేట, ఆగస్టు,27(అక్షర కలం)**

మరికల్: వానాకాలం పంటలో ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందేందుకు నిర్దేశిత 7 రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు వెంటనే సంబంధిత విత్తన డీలర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ మొయిజుర్ రహ్మాన్ సూచించారు.రిజిస్ట్రేషన్ సమయంలో రైతులు విత్తన కొనుగోలు రసీదు, భూమి పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని తెలిపారు.



## విద్యుత్‌శాఖ అధికారుల 'ప్రజా బాట' కార్యక్రమం

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో విద్యుత్‌శాఖ అధికారులు గురువారం 'ప్రజా బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల వద్దకే వెళ్లి విద్యుత్ సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. విద్యుత్ వినియోగం, భద్రతా చర్యలతో పాటు డిజిటల్ చెల్లింపుల విధానంపై అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. విద్యుత్‌శాఖ ఎస్‌సీ అబ్దుల్ కరీమ్ మాట్లాడుతూ.. ప్రజలు



ఎదుర్కొంటున్న ఎలాంటి విద్యుత్ సమస్యలనైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ రవిప్రసాద్, ఏడీఈ రమేష్‌బాబు, ఏఈ శివకుమార్, లైన్‌మెన్లు జయన్న నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్, అడ్వాన్స్ లాప్రోస్కోపిక్ సర్జరీలతో సులభంగా క్లిష్టమైన చికిత్సలు

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:సాధారణంగా 24 గంటల సుదీర్ఘ సమయం పట్టే అత్యంత క్లిష్టమైన పేగు ఆపరేషన్లను సైతం లేటెస్ట్ అడ్వాన్స్ లాప్రోస్కోపిక్ విధానం ద్వారా అత్యంత విజయవంతంగా చేయగల సామర్థ్యం యశోద ఆసుపత్రిలో ఉందని డాక్టర్ స్పష్టం చేశారు. అలాగే కిడ్నీ, అండాశయ (ఓవరీ), గ్యాస్ట్రో ఎంటరాలజీ తదితర క్లిష్టమైన సమస్యలతో బాధపడే వారికి రోబోటిక్ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ అధునాతన రోబోటిక్ మరియు లాప్రోస్కోపిక్ విధానాల్లో కోత చాలా తక్కువగా ఉండటం వల్ల పేషెంట్లు ఆపరేషన్ తర్వాత తక్కువ సమయంలోనే కోలుకుని తమ దైనందిన పనుల్లోకి త్వరగా వెళ్లవచ్చని ఆయన తెలిపారు.అంతేకా కుండా, ఈ అత్యాధునిక రోబోటిక్ మరియు లాప్రోస్కోపిక్ చికిత్సలకు పూర్తి స్థాయి హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ కూడా వర్తిస్తుందని, కాబట్టి రోగులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్లు సుదర్శన్ రెడ్డి, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని వారు సూచించారు.ఈ సర్జరీల వల్ల ఉపయోగాలు వేగవంతమైన రికవరీ: రోబోటిక్ మరియు అత్యాధునిక లాప్రోస్కోపిక్ విధానాల ద్వారా కోత తక్కువగా ఉండటం వల్ల రోగులు ఆపరేషన్ తర్వాత చాలా త్వరగా కోలుకుంటారు. ఇన్సూరెన్స్ సౌకర్యం: ఈ అత్యాధునిక రోబోటిక్, లాప్రోస్కోపిక్ చికిత్సలకు ఆరోగ్య బీమా (హెల్త్ ఇన్సూరెన్స్) కవరేజ్ కూడా వర్తిస్తుందని, రోగులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.ప్రజలు ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల/ఇబ్రహీంపట్నం, ఆగష్టు 27 (అక్షర కలం) గురువారం ఇబ్రహీంపట్నం మండలం బర్ధిపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత





విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. బర్ధిపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహ రావు, తహసీల్దార్ వర ప్రసాద్, రెవెన్యూ అధికారులు, సర్వేయర్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి, పట్టుదల అవసరం.

**ఉచిత పోలీస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..**

**జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్.**





జగిత్యాల, ఆగష్టు 27 (అక్షర కలం) కృషి పట్టుదల ఉంటే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పోలీసు శిక్షణ శిబిరాన్ని రూరల్ సీఐ సుధాకర్ సందర్శించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు శారీరక కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించినట్లయితేనే పోటీ పరీక్షల్లో విజయం సాధించగలుగుతారని వివరించారు. ఈ మూడు నెలల కాలంలో ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉండాలన్నారు. పోలీసు వృత్తి అనేది సమాజంలో ఒక బాధ్యత గల ఉద్యోగం అని దీన్ని సాధించడానికి శారీరక శ్రమతో పాటు విషయ పరిజ్ఞానం, క్రమశిక్షణ కఠోర పరిశ్రమ కూడా అవసరమని తెలిపారు. ఎంతోమంది గ్రామీణ యువకులకు పోలీస్ ఉద్యోగం మీద మక్కువ ఉన్నప్పటికీ ఆర్థిక భారంతో కూడిన కోచింగ్ తీసుకోలేని పరిస్థితిలో వారి పోలీస్ ఉద్యోగం కల నెరవేరడం లేదన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వాల్మీకి ఆవాసం ద్వారా హైదరాబాద్ స్థాయిలో శిక్షణనిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. దేశ సేవ, సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో శిక్షణ పొందడానికి వచ్చిన యువకులు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, చంద్రశేఖర్, బొమ్మెర సత్యనారాయణ, , సురేష్, సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలల్లో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**రాయికల్,ఆగస్టు 27 (అక్షర కలం):**

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల, కృష్ణవేణి హైస్కూల్ తో పాటు భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ పండుగ విశిష్టతను చాటిచెప్పారు.



పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడితో, ఆత్మీయతతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధాలకు, పరస్పర రక్షణకు ప్రతీక అని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల నిర్వహణ ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే, ప్రతి విద్యార్థిలో దేశభక్తి, సేవాభావం పెంపొందాలని, భవిష్యత్తులో దేశ రక్షణలో కూడా విద్యార్థులు భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, త్యాగనిరతి వంటి విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి... టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి

**రంగారెడ్డి :అక్షర కలం**

పి ఆర్ సి ప్రకటించాలని , కరువు భత్యం బకాయిలు మంజూరి చేయాలని, నూతన ఆరోగ్య భీమా పథకం సమర్థవంతంగా అమలు చేయాలని మరియు ఇతర పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ రోజు తెలంగాణ ఉద్యోగుల , ఉపాధ్యాయుల , పెన్షనర్ ల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు ఇందిరాపార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు టీజీవో అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు . ప్రజాప్రభుత్వం గా చెప్పుకుంటున్న




ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం , ప్రజలలో భాగమైన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా తాత్సార్యం చెస్తూ ఉద్యోగులను తీవ్ర అశాంతికి గురిచేస్తుందని అయన అన్నారు. ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ భట్ట విక్రమార్క క్యాబినెట్ సబ్ కమిటీని , శ్రీ నవీన్ మిట్టల్, ఐఏఎస్ అధికారుల కమిటీని, మంత్రులను ఎన్నో సార్లు కలిసినా సమస్యల పరిష్కారం కావడం లేదని దీనిపై ఉద్యోగుల రాష్ట్ర ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అయన అన్నారు .టీజీఇ జాక్ ఇచ్చిన పిలుపుమేరకు ఇందిరాపార్క్ వద్ద జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పెండింగులో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకొనే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. టీజీఇ జాక్ సెక్రెటరీ జనెరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, పిఆర్సి అమలు, డి .ఎ . బకాయిల కొరకు ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినప్పటికీ చలనం లేదని, ఈరోజు జరిగిన ధర్నా ప్రభుత్వానికి ఒక గట్టి హెచ్చరిక అని , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను ఒప్పుకోకుంటే , భవిష్యత్తులో తాము తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నూతనకంటి వెంకట్, శాంతి శ్రీ, సైదమ్మ, అనిత, రాకేష్, మహేశ్వరి, మసూద్ ఆలీ, నరేందర్, రోజా, శ్రీనివాస్, మహేష్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

**హుజురాబాద్, ఆగస్టు27 ( అక్షర కలం) :**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి సమీపంలో జాతీయ రహదారి 563ని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గురువారం రాత్రి పరిశీలించారు. జాతీయ రహదారిని అనుకొని డంపింగ్ యార్డ్ ఉండడం పట్ల భారత జాతీయ రహదారుల ప్రాధికారత సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ, మునిసిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న స్థలంలో కొంత దూరం వరకు చెత్త డంప్ చేయడం నిలిపివేయాలని అన్నారు. ఇదే స్థలంలో రహదారికి కొంత దూరం తర్వాత డంప్ చేయాలని సూచించారు. రహదారిని అనుకున్న స్థలంలో పచ్చదనం పెంపొందించాలని, మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చెత్త సేకరించే వాహనాలు జాతీయ రహదారి నుండి కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల నుండి ఈ స్థలంలోకి వచ్చి డంప్ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు. జాతీయ రహదారి నుండి చెత్త సేకరణ వాహనాలు వెళ్లకుండా చూడాలని, హుజురాబాద్ పట్టణంలోని డివిజన్ల వారీగా సేకరించిన చెత్త డంప్ యార్డులో వేసేందుకు వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రహదారిని ఆనుకొని చెత్త వేయకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో జల కుమారి, ఎన్. హెచ్. ఏ. ఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

## మరికల్ నోబుల్ హైస్కూల్లో ముందస్తు రాఖి పౌర్ణమి పండుగ : - కరస్పాండెంట్ అనీల్ కుమార్ :



**నారాయణపేట, ఆగస్టు, 27, (అక్షర కలం)**

మరికల్ మండల కేంద్రంలోని నోబుల్ హై స్కూల్ లో రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని గురువారం రాఖీ పండుగ వేడుకలు కరెస్పాండెంట్ అనిల్ కుమార్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరిచేతికి ఒక్కరు రాఖీ కట్టుకొని ముందస్తుగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెల అనుబంధం ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, నవనీత, ఉపాధ్యాయులు, జ్యోతి, అనిల్ కుమార్ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**హుజురాబాద్, ఆగస్టు27 ( అక్షర కలం ):**

హుజురాబాద్ బిసిఐ ఆఫీసులో సైదాపూర్ క్లస్టర్ కి సంబంధించిన 9 గ్రామాల 50 మంది మహిళా రైతులతో ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కె వి కె సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు గారు సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి సార్ గారు జాతీయ మొక్కల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ మరియా దాస్ గారు క్లస్టర్ ఇంచార్జ మురళీధర్ సార్ గారు మరియు ఫీల్డ్ కోఆర్డినేటర్స్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం పైన పాటించాల్సినటువంటి పద్ధతులపైన అదేవిధంగా కషాయాల తయారీ విధానం పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే ముఖ్యంగా ఎలుకల నివారణ పైన ధాన్యం నిలువలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ



**వీణవంక ఆగస్టు 27 ( అక్షర కలం ):**

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ ప్రజలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో నవంబర్ 13, నుంచి 16 తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. బొడ్రాయి నిర్మాణానికి దాతలుగా కీర్తిశేషులు మాద ప్రకాష్ రెడ్డి, మాడా కరణ దంపతుల కుమారుడు మధుకర్ రెడ్డి, ప్రత్యూష ముందుకు వచ్చి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భూమి పూజ కార్యక్రమంలో గ్రామప్రజలు, వేద పండితులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్‌నగర్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

**వీణవంక, ఆగస్టు 27 (అక్షర లం):**

వీణవంక మండలంలోని ఎంపీయూపీఎస్ హిమ్మత్‌నగర్ పాఠశాలలో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని తమ సోదరభావాన్ని చాటుకున్నారు. నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనము దేశానికి రక్ష అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు ఉత్సాహాన్ని నింపాయి. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ.. పూర్వకాలంలో యుద్ధానికి వెళ్లే భర్తలు విజయవంతంగా తిరిగి రావాలని భగవంతుడిని పూజించి రక్ష కట్టే ఆచారం ఉండేదని, కాలక్రమేణా అది అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య అనురాగానికి ప్రతీకగా మారి రాఖీ పండుగగా రూపాంతరం చెందిందని వివరించారు. ?ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రజిత, ప్రియాంక, రాధమ్మలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# సమస్యల పరిష్కారానికి టిజిఈజేఏసి "మహాధర్నా"

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్రప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని టిజిఈజేఏసి నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజేఏసి) పిలుపుమేరకు గురువారం టీజీఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఎదుట మహా ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల అసోసియేషన్లు, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారులు సుమారు 4500 మంది హాజరై, మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని, నిరసన వ్యక్తం చేశారు. ముందుగా ఐడిఓసి ముఖద్వారం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అందజేశారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు 2వ పిఆర్సి ని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6 విడతల డిఏ లను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఈహెచ్ఎస్ ను తక్షణమే



సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రతి నెల 2,000 కోట్ల రూపాయలు విడుదల చేసి ఉద్యోగులకు బకాయిలను త్వరితగతిన చెల్లించాలని, ఉద్యోగుల సిపిఎస్ సమస్యను పరిష్కరించి ఉద్యోగ న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలకు, అసోసియేషన్లకు తగిన గుర్తింపు కల్పించాలి, సమస్యలను అధికారికంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిగణించి, చర్చల ద్వారా తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. న్యాయమైన డిమాండ్ ఉద్యోగుల ఆర్థిక సామాజిక సేవ ప్రజలకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే చర్చలకు పిలిచి సమస్యలకు తక్షణం పరిష్కారం చూపాలన్నారు జిల్లా సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన తదుపరి కార్యాచరణను సంఘాల నాయకులతో సమన్వయం చేసుకొని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఈజేఏసీ అదనపు సెక్రటరీ జనరల్ కే శంకర్, జిల్లా కో చైర్మన్లు జి చక్రపాణి, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బట్టారి వెంకటేశ్వర్లు, గుండేటి నాందేవ్, సుమిత్, పోడేటి సంజీవ్, పొలాస సత్యనారాయణ, ం ట వేణుగోపాల్, పత్తి సత్తయ్య, బి ప్రభాకర్, దుర్గ ప్రసాద్, బి రామ్మోహన్, కెవిఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, ఎండి అజర్, రాసపల్లి రవి, జి రాజగోపాల్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ లు బొడ్డు శ్రావణ్ కుమార్, ఏ సుధాకర్, వైస్ చైర్మన్లు బి మోహన్, జి రాజవేణు, ఓ కృష్ణ, బి మనోజ్, మోతె జయకృష్ణ, సూరినేని గంగాధర్, బన్న రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఏ సునీత, ఎన్ గోపాల్, బెజ్జంకి జగన్, ఏ రాజేందర్ రెడ్డి, మోషిన్ అహ్మద్, వెంకటరమణ, ఎం రమేష్, రాథోడ్ రమేష్, ఫైనాన్స్ కార్యదర్శి అనుముల సతీష్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి జె రామ్ కుమార్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తిరుపతి, మేడి శంకర్, గుండు వెంకటేశం, జి వెంకటస్వామి, కే శ్రీధర్ స్వామి, టీజీవో, టీఎన్జీఓ, నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27:**



జిల్లాలోని అవడం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదరులైన విద్యార్థులకు రాఖీలు కట్టి, పరస్పరం ప్రేమాభిమానాలను పంచుకున్నారు. రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ఆత్మీయత వంటి మంచి లక్షణాలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవడం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు కారుకూరి రజిత , విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న అధికారికి ఘన సన్మానం



**మందమర్రి, ఆగస్టు 27 అక్షర కలం:**

సింగరేణిలో కార్పొరేట్ జిఎం (ఈ అండ్ ఎం) సిహెచ్పి గా విధులు నిర్వహిస్తూ ఆగస్టు 31న పదవీ విరమణ పొందనున్న కార్పొరేట్ జిఎం ఎస్ సోమయాజులు వి రామమూర్తి ను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించి, ఘనంగా సన్మానించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని, రామమూర్తి సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో, సిహెచ్పి ల పనితీరు మెరుగుపరచడంలో సోమయాజులు వి రామమూర్తి అందించిన సేవలు ఎంతో అభినందనీయమని, సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి నిబద్ధతతో పనిచేసి సంస్థ ప్రగతికి విశేష తోడ్పాటు అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జా, ఏజిఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, కేకే ఓసీ ప్రాజెక్ట్ అధికారి రాంబాబు, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ వంశీధర్, డిజిఎం (ఐఈడి) కిరణ్ కుమార్, ఆర్కేపీ సీహెచ్పీ ఏఈ చంద్రమౌళి, ఎస్ఈ (ఈ అండ్ ఎం) నరేష్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఆగస్టు 27 అక్షర కలం:**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27:**



జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి, లక్షెట్టిపేట మండలం చందారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన గ్రామసభలలో ఆయా మండలాల తహశీల్దార్లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచి, అందులో గుర్తించిన అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో చదివి వినిపించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎవెస్టి ఆబ్సెంట్, షిఫ్ట్, డెడ్ ఓటర్లకు సంబంధించి నోటీసులను నిబంధనల ప్రకారం జారీ చేసి, తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27:**

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 49 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 103 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన



కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్టీసి, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 95 లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ల ఏసిపిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధంతో వెల్లివిరిసే అన్నాచెల్లెళ్ల అనురాగం

**వీణవంక, ఆగస్టు27 ( అక్షర కలం ):**

అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ఉండే పేగుబంధం. ఆ అనురాగానికి, ఆప్యాయతకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచే 'రాఖీ పౌర్ణమి' ఈ రోజు.. ప్రతి సంవత్సరం ఈ పండగను శ్రావణ మాసంలో ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా, వేడుకగా జరుపుకుంటారు.. ?రక్షణకు రక్షాబంధనం పవిత్రమైన రాఖీ పండగ రోజు అక్కచెల్లెళ్లు తమ తోడబుట్టిన అన్నదమ్ములకు



శ్రేయస్సును, ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ కుంకుమతో బొట్టు పెట్టి వారి చేతికి రాఖీ కడుతారు. తీపి తినిపించి ఆశీస్సులు అందిస్తారు.. ప్రతి పరిస్థితుల్లోనూ తమ అన్నదమ్ములకు భగవంతుని రక్షణ ఉండాలని మనస్ఫూర్తిగా మొక్కుకుంటారు. ?జీవితాంతం తోడుంటామనే అభయం మణికట్టుపై రక్షాబంధనం ముడిపడిన వేళ, అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్లకు జీవితాంతం రక్షణగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా తోడుగా నిలుస్తామని అభయమిస్తారు. తమ అక్కాచెల్లెళ్లకు ప్రేమతో అన్నదమ్ములు కానుకలు, విరాళాలు అందజేస్తారు.. ఈ రాఖీ పౌర్ణమి పండుగ ప్రతీ ఇంట ఆనంద నిలయాలను నింపుతోంది.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955